

19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

బుధవారం 14-01-2026 పేజీలు : 18


## సాంప్రదాయాల సందడిలో

# నేడు భోగి పండుగ..

➤ పాతదాన్ని వీడుతూ కొత్త ఆశలతో ముందడుగు ➤ పల్లె నుండి పట్నం వరకు సందడే సందడి ➤ కొత్త ఆశలకు చిగురు..

2 లో



## సింహగిరి పై ధారోత్సవాల

# దివ్య వైభవం..



⇨ అప్పన్న నీరాట్టోత్సవాల ఆధ్యాత్మిక శోభ

⇨ ఆండాళ్ తిరుప్పావైతో మార్మోగిన స్వామి సన్నిధానం

2వ పేజీలో



# నిలువు దోపిడీ!

⇨ భారీ రేట్ల తో ప్రయాణికులకు నడ్డివిరుపు ⇨ దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు తప్పని తిప్పలు ⇨ ప్రతి సంక్రాంతి సీజన్ లో తప్పని దోపిడి దందా ⇨ అధిక రేట్లతో ప్రజల జేబులకు గుల్ల

⇨ ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు



2వ పేజీలో



# జర భద్రం..

⇨ సోషల్ మీడియాలో పోస్టులే ఇళ్లను గుల్ల చేస్తాయి ⇨ సంక్రాంతికి సొంత ఊర్లు వెళ్లే వాళ్ళు అప్రమత్తంగా ఉండాలి ⇨ వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు ⇨ పండుగ సమయంలో ఖాళీ ఇళ్లను దొంగలు టార్గెట్ చేస్తారు ⇨ విలువైన వస్తువులను బ్యాంకు లాకర్ లో భద్రపరచుకోవాలి ⇨ అనుమానిత వ్యక్తుల కోసం పోలీసులకు సమాచారం ఇవ్వాలి

3వ పేజీలో



సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి

# సెన్సస్-2027 నిర్వహణకు పూర్తిస్థాయిలో సిద్ధం

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

(వార్త 6వ పేజీలో)

# సాంప్రదాయాల సందడిలో నేడు భోగి పండుగ..





**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

నేడు భోగి పండుగ.సంక్రాంతి పర్వదినాలకు ఆరంభ ఘడియగా నిలిచే ఈ పండుగ, పల్లె నుంచి పట్టణం వరకు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపుతోంది. పాత కష్టాలను, చేదు జ్ఞాపకాలను వీడుతూ, కొత్త ఆశలు--ఆకాంక్షలతో జీవన ప్రయాణాన్ని ప్రారంభించాలనే సందేశంతో భోగి పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు.ఉదయాన్నే ఇళ్ల ముందు ముంగిళ్లలో రంగురంగుల ముగ్గులు, వాటి మధ్యలో వెలిగించిన గోబ్బెమ్మలు పండుగ శోభను తలపిస్తాయి.భోగి మంటలతో పాత వస్తువులను దహనం చేస్తూ, నూతన జీవనానికి స్వాగతం పలుకుతారు. ఇది కేవలం ఆచారం మాత్రమే కాకుండా, మనసులోని ప్రతికూల భావాలను కూడా విడిచిపెట్టాలనే సంకేతంగా భావిస్తరూ.వ్యవసాయానికి తెచ్చే పండుగ భోగి..ఈ పండుగ రైతులకు ప్రత్యేకమైనది. పొలాల్లో పండిన ధాన్యానికి, ప్రకృతికి దండం పెట్టి ఈ పండుగను జరుపుకుంటారు. మంచి దిగుబడులు, సమృద్ధి జీవనం అందించిన భూమాతకు నమస్కరించే రోజు భోగి అని పెద్దలు చెబుతారు. కుటుంబ బంధాలకు పండుగ పల్లెల్లో బంధువుల సందడి, గ్రామాల్లో భోగి మంటల చుట్టూ పిల్లల ఆటలు, పెద్దల ఆశీర్వచనాలతో పండుగ వాతావరణం ఉల్లాసంగా మారింది. నగరాల్లోనూ సంప్రదాయాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులు కలసి పండుగను జరుపుకుంటున్నారు.పర్యావరణ హితంగా భోగి ఈ ఏడాది పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని పలుచోట్ల ప్లాస్టిక్, రబ్బరు వంటి హానికర వస్తువులను భోగి మంటల్లో వేయకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకర జీవనంపై ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. కొత్త ఆశలకు ఆరంభం భోగి పండుగ మనకు ఇచ్చే ప్రధాన సందేశం ఒక్కటే- పాతదాన్ని విడిచిపెట్టి, కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం, శాంతి, సమృద్ధి నింపాలని ప్రజలు కోరిక.

# సింహగిరి పై ధారోత్సవాల దివ్య వైభవం..



**సింహాచలం, జనవరి 13, మేజర్‌న్యూస్:** కలియుగ వైకుంఠంగా ప్రసిద్ధి చెందిన సింహాచల క్షేత్రంలో శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు అపూర్వ వైభవంతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన నీరాట్టోత్సవాలు (ధారోత్సవం) భక్తుల మనసులను భక్తి, ఆనంద రసాలతో నింపాయి. ధనుర్మాస వ్రతాన్ని పురస్కరించుకుని జరుగుతున్న ఉత్సవాల్లో 4 వ రోజు కావడం విశేషం. బ్రాహ్మీ ముహూర్తంలో స్వామివారి సన్నిధానంలో ప్రారంభమైన కార్యక్రమాల్లో, ఆండాళ్ అమ్మవారు (గోదాదేవి) రచించిన పవిత్రమైన తిరుప్పావై పాశురాల పఠనం ఆలయాన్ని ఆధ్యాత్మిక కాంతులతో నింపింది. గోపికల హృదయభక్తిని ప్రతిబింబించే ఈ పాశురాలు భక్తులను పరవశింపజేశాయి.ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ ధార్మిక ప్రవచనం చేస్తూ,"నీరాట్టోత్సవం అనేది కేవలం నీటితో చేసే బాహ్య స్నానం కాదు. భగవంతుని అనంతమైన కల్యాణ గుణాలనే సముద్రంలో మునిగి తేలడమే నిజమైన స్నానం. ఆ గుణానుభవమే మనకు నిజమైన శుద్ధిని, ఆనందాన్ని ప్రసాదిస్తుంది"అని విశదీకరించారు.ఈ రోజు పఠించిన తిరుప్పావై పాశురంలోని అంతరార్థాన్ని వివరిస్తూ, శాస్త్ర పాండిత్యం లేకపోయినా భగవంతునిపై అచంచలమైన భక్తి ఉన్న గోపికల వినయభావాన్ని వివరించారు. ఉదరపోషణకోసం కాదు, భగవంతుని సేవకే జీవితం అంకితం చేయాలని, ఏడు జన్మలకైనా స్వామివారితో విడదీయరాని అనుబంధం కలగాలని గోపికలు కోరిన భావాన్ని భక్తులకు స్పష్టంచేశారు. ఇతర ప్రాపంచిక కోరికలను విడిచి, నిత్యం స్వామి సేవలో తరించడమే పరమ లక్ష్యమని, బ్రాహ్మీ ముహూర్తంలో లేచి స్వామి సేవ చేయడం జీవితానికి శ్రేష్ఠ మార్గమని భక్తులకు ఉపదేశించారు. ఈ ఆధ్యాత్మిక సందేశం భక్తుల హృదయాల్లో లోతుగా నిలిచింది.ఈ కార్యక్రమం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించబడింది. ఆలయ ప్రధానార్చకులు, స్థానాచార్యులు, వేద పండితులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు శోభను చేకూర్చారు.సింహాచల గిరిపై కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు భక్తుల్లో భగవద్భక్తిని మరింతగా పెంపొందిస్తూ, ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరింపజేస్తున్నాయి.

# అధిక రేట్ల తో ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడి...!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**



సంక్రాంతి పండుగ ప్రైవేట్ ట్రావెల్స్ కు భారీ ఆదాయాన్నిచ్చే పండుగ. ఈ డిమాండ్ తో రెండింతల నుంచి నాలుగింతల వరకు టికెట్ ధరలు పెంచి సొమ్ము చేసుకుంటున్నారు.అధికారులకు తెలిసిన పట్టించుకునే నాధుడే లేడు. మరొక పక్క ఆర్టీసీ బస్సులు రద్దీ దృష్ట్యా అదనపు బస్సులు వేస్తున్నప్పటికీ చాలామంది సుఖ ప్రయాణం కోసం ప్రైవేట్ ట్రావెల్స్ ను ఆశ్రయిస్తున్నారు.ఇదే అవకాశం గా భావించి కొందరు ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు భారీగా టికెట్ ధరలను పెంచుతున్నారు.బాగా సొమ్ము చేసుకుంటున్నారు.ఆర్టిసి కాంప్లెక్స్ తో పాటు బుల్లయ్య కాలేజీ వద్ద అలాగే నగరంలోని పాయింట్ల వద్ద ప్రైవేట్ బస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.సంక్రాంతి పండుగ కావడంతో త్వరగా తమ ఊళ్ళకు వెళ్లాలని ఆత్రుతలో చాలామంది టికెట్ రేట్లను కూడా ఆలోచించకుండా ప్రైవేట్ ట్రావెల్స్ లో ప్రయాణం చేస్తున్నారు.ఇది కలిసి వచ్చిన అంశం కావడంతో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు నాలుగు డబ్బులు వెనకేసుకుంటున్నారు.

## హడలిపోతున్న జనం..

పండుగ ప్రయాణమంటేనే ప్రజలు హడలిపోతున్నారు. బస్సు టికెట్ల ధరలు చూసి భయపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.భోగి,సంక్రాంతి,కనుమ సీజన్‌లో ప్రైవేట్ ట్రావెల్స్ ఆపరేటర్లు కాసుల పంట పండించుకుంటున్నారు. టికెట్ల రేట్లను విపరీతంగా పెంచి, ప్రయాణీకులను నిలువు దోపిడీ చేస్తున్నారు.సాధారణ సమయాల్లో ఉండే టికెట్ ధరలను సంక్రాంతి సీజన్‌లో రెట్టింపు చేసేశారు. ఇంకా డిమాండు ఎక్కువగా ఉన్న ప్రాంతానికి అంతకంటే ఎక్కువ మొత్తంలోనే టికెట్లను అమ్ముతున్నారు.ఇప్పటి వరకు ప్రైవేట్ ట్రావెల్స్ ఆపరేటర్లు ఆన్‌లైన్ ద్వారా టికెట్ రేట్లను విక్రయించేవారు. పండుగ సమయంలో తత్కాల్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అడిగినంత చెల్లిస్తేనే టికెట్ ఇస్తూ రిజర్వు చేస్తున్నారు.ఇదంతా ఆయా ట్రావెల్స్ కార్యాలయాల వద్దే జరుగుతోంది. ప్రతియేటా సంక్రాంతి వచ్చిదంటే చాలు ఇదే పరిస్థితి.

## నిబంధనలకు విరుద్ధంగా..

నిబంధనలకు విరుద్ధంగా టికెట్ ధరలను పెంచుతున్న ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీకి పరోక్షంగా సహకరిస్తోందనే ఆరోపణలు వెలువడుతున్నాయి. అసలు ప్రజల ఫిర్యాదులను కూడా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి.ప్రైవేట్ యజమానులు ఇచ్చే లంచాలకు కొందరు అధికారులు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వదిలేస్తున్నారని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.ఈ కారణంగానే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అధిక రేట్లు పెంచి ప్రయాణికుల నడ్డి విరుస్తున్నారని ఆరోపిస్తున్నారు

## సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ ట్రావెల్స్..

తెలుగువారికి పెద్ద పండుగ అంటే సంక్రాంతి. ఈ పండగ సమయంలోనే చాలామంది తమ కుటుంబాలతో సహా సొంత ఊర్లకు ప్రయాణం అవుతూ ఉంటారు. పెద్ద ఎత్తున వెళుతూ ఉండటం వలన రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసి ఉంటాయి.బస్సులతో పాటు రైళ్లు కూడా జనాల తో కిటకిటలాడుతూ ఉంటాయి సార్.ఈ నేపథ్యంలో గత కొద్ది రోజుల నుండి విశాఖ నుంచే వెళ్లే వారి సంఖ్య పెరుగుతోంది.అలాగే బయట ప్రాంతాల నుంచి పండుగ కోసం విశాఖ వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది.ఈ అవకాశాన్ని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలుసద్వినియోగం చేసుకుని బాగా సొమ్ము చేసుకుంటున్నాయి.గతంలో ఉన్న టికెట్ రేట్ల కంటే నేడు అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.దీనికితోడు ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలుఅన్ని ఒక సిండికేట్ గా ఏర్పడి అధిక రేట్లకు టిక్కెట్టు అమ్ముతూ జనం నడ్డి విరుస్తున్నారు.సదరు ప్రయాణికులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే ఇప్పుడు కరువయ్యారు.

## అధికారులు తీరుపై విమర్శలు..

నగరంలో ఇంత పెద్ద భారీ స్కాం జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.అది తమకు సంబంధించిన వ్యవహారం కాదన్నట్లుగా చూస్తున్నారు.అధిక రేట్లతో తమ నడ్డి విరుస్తున్నారని ప్రజలు నేరుగా ఫిర్యాదు చేస్తున్న అధికారులు పట్టించుకోకుండా ప్రేక్షక పోషిస్తున్నారు.దీంతో ప్రైవేట్ ట్రావెల్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.ఈ ట్రావెల్స్ పై అధికారుల దృష్టి లేకపోవడం,చూసి చూడనట్టు వదిలేయడం,ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోకపోవడంప్రైవేట్ ట్రావెల్స్ కు కలిసి వచ్చింది.

## ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ..

తెలుగు వాళ్లు జరుపుకునే పండుగల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న పండుగ "సంక్రాంతి"మూడు రోజుల పాటు జరుపుకునే ఈ పండుగకు దేశ, విదేశాల నుండి సైతం విశాఖకు వస్తుంటారు.ఇక్కడి నుంచి కూడా కొందరు బయట ప్రాంతాలకు వెళుతూ ఉంటారు.ఫెస్టివల్ ను క్యాష్ చేసుకోవాలన్న ప్రైవేట్ ట్రావెల్స్ ఆలోచన పండుగకు ఇంటికి వెళ్దాం అనుకునేవారి కుటుంబాల్లో మాత్రం నిరాశే మిగిల్చుతుంది. గత నష్టాలను భర్తీ చేసేందుకు సంక్రాంతి పండుగ సీజన్ ను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.అయితే గతంలో కూడా దసరా పండుగ, సంక్రాంతి పండుగల సమయంలో అధిక రేట్లకు టిక్కెట్లను విక్రయించేవారు.అయితే ఈ సంక్రాంతికి మాత్రం మరింతగా టికెట్ల రేట్లను పెంచి జనానికి పెను భారం మోపుతున్నారు.మాములు సమయాల్లో నామమాత్రంగానే ఉండే బస్ చార్జీలు పండుగలు వస్తే ఆకాశాన్నంటుతున్నాయని ప్రజలు భయపడుతున్నారు.

## భయపెడుతున్న టికెట్ చార్జీలు..

వైజాగ్ నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే సాధారణ రోజుల్లో ఉండే టికెట్ ధరలు సంక్రాంతి సీజన్లో మాత్రం అధికంగా ఉంటున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పండగలకు విజయవాడ,నెల్లూరు, తిరుపతి, చిత్తూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లే వారిని దృష్టిలో ఉంచుకుని ఈ దోపిడీ పర్వాన్ని కొనసాగిస్తున్నాయి.రైళ్లలో ప్రయాణించాలంటే ఇప్పటికప్పుడు బెర్తులు దొరకవు.ఆర్టీసీ బస్సుల్లో వెళ్దామంటే అదనపు సర్వీసులు వేస్తున్నామని చెప్పినా అవి రద్దీకి ఏమాత్రం చాలవు.అందువల్ల చాలామంది విధిలేక అందుబాటులో ఉన్న ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ఇదే ఛాన్స్‌గా క్యాష్ చేసుకుంటున్నాయి ప్రైవేట్ ఏజెన్సీలు. ఇలా ఇటు ప్రైవేటు, అటు ఆర్టీసీ యాజమాన్యాలు వీలు చిక్కినప్పుడల్లా ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్నాయని ఫలితంగా పండుగ టైంలో ఊరేళ్ళలంటే భయంగా ఉందని అంటున్నారు ప్రయాణికులు.

## జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా పలు సేవా సంఘాలకు ఘన సన్మానం



**పద్మనాభం, జనవరి 13, మేజర్‌న్యూస్:** జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా పద్మనాభం మండలం రేవిడి పంచాయతీకి చెందిన శ్రీ శ్రీనివాస సేవా సంఘం మరియు డొక్కా సీతమ్మ సేవాదళ్ కు భీమిలి ఇన్చార్జి గంట రవితేజ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక భవిష్యత్ తరాలకు వారిది యువతేనని అన్నారు. అటువంటి యువత ఎంతమందో మహానుభావులు స్ఫూర్తితో సేవాభావంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొని వారి మానవత్వాన్ని, సేవా స్ఫూర్తి పదిమందికి ఉపయోగపడేలా సేవ చేయాలని అన్నారు. స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా రేవిడి గ్రామానికి చెందిన శ్రీనివాస సేవా సంఘం మరియు డొక్కా సీతమ్మ సేవాదళ్ కు సన్మానం చేయడం జరిగిందని వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది మానవసేవే మాధవసేవ లక్ష్యంగా, పరోపకారం చేస్తూ, తమ వంతు సేవాభావాన్ని స్వామి వివేకానంద స్ఫూర్తిగా ముందుకు వెళ్లాలని, ఇటువంటి సేవా సంఘాలకు ఎప్పుడు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని గంటా రవితేజ అన్నారు. అనంతరం పలు సేవా సంఘాల ఉత్తమ పనితీరు, మంచి గుర్తింపు కలిగిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంటా రవితేజ తో పాటు పలువురి నేతలు,పలు సేవా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయం సెక్రటరీ గుండెపోటుతో మృతి

**ఆరిలోవ, జనవరి 13, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు, ఆరిలోవ, శివాజీ నగర్ -2 సచివాలయం-9 లో టౌన్ ప్లానింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న చందక ఉదయ్ కుమార్(44) మంగళవారం విధి నిర్వహణలో భాగంగా ముడసర్లోవ రోడ్లో విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుతో రావడంతో కుప్పకూలిపోయారు. స్థానిక ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సింహపురి కాలనీ ఫేజ్ -2 లో నివాసం వుంటున్నారు.పెళ్ళి అయ్యి రెండు సంవత్సరాలు అయినట్లు తోటి ఉద్యోగులు తెలిపారు.



## బాబా ఆలయం లో ముగ్గులు పోటీలు

**ఆరిలోవ, జనవరి 13, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు పరిధిలో గల చినగదిలి నార్త్ షిరిడి సాయి బాబా ఆలయంలో సంక్రాంతి పురస్కరించుకొని సోమవారం రాత్రి ఆలయ కమిటీ నిర్వహించిన ముగ్గుల పోటీల్లో సరోజ, జజె.అరుణ, జి సరళ ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీలో ప్రధమ ద్వితీయ తృతీయ విజేతలతో పాటు పాల్గొన్న వారికి కూడా బుధవారం భోగి పండుగ రోజు బహుమతులు ప్రధానం చేస్తామని ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో విజేతల ఎంపికకు న్యాయ నిర్ణేతలగా ఆర్ మహిత పాత్రో, డి శ్రీదేవి, ఐ. వీణ వ్యవహరించారు. భోగి రోజు శబరిమలైలో జ్యోతి దర్శనం ఇచ్చే సమయంలో బాబా ఆలయంలో పూజలు జరిపి అయ్యప్ప జ్యోతి కి నీరాజనంగా ఆకాశ దీపాన్ని గగనంలో వదులుతామని ఆలయ కమిటీ తెలిపింది.



# జర భద్రం..

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**



సంక్రాంతి పండుగకు ఇప్పటికే విశాఖ నుంచి చాలామంది తమ సొంత ఊర్లకు ప్రయాణమయ్యారు. పండుగకు కావాల్సిన కొత్తబట్టలతో పాటు ఇతర విలువైన వస్తువుల్ని కొనుగోలు చేసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో పలువురు సోషల్ మీడియా వేదికలపై తమ ఊరిలో సంక్రాంతి పండుగ సంబరాలపై షార్ట్స్, సెల్ఫీలతో పాటు ఇతర వివరాల్ని షేర్ చేస్తూ ఆనందాన్ని నెటిజన్లతో పంచుకుంటున్నారు. అయితే అలా చేయొద్దని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి నగర పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. .

సంక్రాంతి సందర్భంగా చాలా మంది ఊర్లకు వెళ్లే అవకాశం ఉండటంతో దొంగలు ఈ సమయాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. ప్రజలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు.

### తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..

డాక్టర్ శంఖబ్రత బాగ్చి విశాఖపట్నం పోలీస్ కమిషనర్ గా వచ్చినప్పటి నుంచి నగర పరిధిలో ఇప్పటికే సీసీ కెమెరాలను అమర్చడం జరిగింది. వీటి సహాయంతో అనేక నేరాలను నేరాలను ఛేదించడం కూడా జరిగింది. ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సిపి స్పష్టంగా సూచించడం కూడా జరిగింది.అయితే సంక్రాంతి సందర్భంగా విశాఖ నగరం నుంచి తమ సొంత ఊర్లకు వెళ్లే వాళ్ళు కచ్చితంగా విలువైన సామాగ్రిని భద్రపరుచుకోవాలని సిపి సూచించడం జరిగింది. అలాగే ప్రతి అపార్ట్మెంట్, షాపులు, నివాస భవనాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.ఇంట్లో వాళ్ళందరూ కలిసి పండగకు తమ ఊరు వెళ్లే ముందు సమీప పోలీసులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆ ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనాలు జరుగుతాయని ఆయన చెప్పారు. అందుకే తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

### ఇళ్ల భద్రతా చర్యలు..

ఊర్లకు వెళ్లే వారు ఇంట్లో ఒక గదిలో లైటు వేసి ఉంచడం, తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేయడం, బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా వెంట తీసుకెళ్లడం వంటి చర్యలు తీసుకోవాలని సిపి తెలియజేస్తున్నారు. అదేవిధంగా ఇంటి ముందు చెత్త, దినపత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూసుకోవాలని, లేకపోతే దొంగలు ఇంట్లో ఎవరూ లేరని గుర్తించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.ఈ విషయంలో ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

### వాహనాల భద్రత..

విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో లేదా కార్లలో ఉంచకూడదని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లను ఆవరణలోనే పార్క్ చేయాలని, బయట రోడ్లపై పార్కింగ్ చేయకూడదని సూచించారు. వాహనాలకు హ్యాండిల్ లాక్తో పాటు వీల్ లాక్ కూడా వెయ్యాలన్నారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం మంచిదని పేర్కొన్నారు.ఎక్కువ రోజులు ఊర్లకు వెళ్లేవారు వాటిని వెంట తీసుకెళ్లాలన్నారు. ప్రయాణ సమయంలో బ్యాగుల్లో నగలు, డబ్బు పెట్టుకున్నప్పుడు వాటిని దగ్గరలో ఉంచుకోవాలన్నారు. బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరించే అవకాశం ఉందన్నారు.

### టెక్నాలజీ ఆధారిత భద్రత..

ఇళ్లలో టైమర్తో కూడిన లైట్లు, మోషన్ సెన్సర్ లైట్లు అమర్చు కోవాలని సూచించారు. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా మొబైల్ నుంచే ఇంటిని ప్రత్యక్షంగా గమనించే అవకాశం ఉందన్నారు. ఇంటి లోపల రహస్య ప్రదేశంలో అమర్చుకోవాలన్నారు.ప్రజలు తమ ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటుకు సహకరించాలని చెప్పారు.పోలీస్ స్టేషన్ నంబర్లు, బీట్ కానిస్టేబుల్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలన్నారు. కాలనీల్లో కమిటీలు ఏర్పాటు చేసి వాచ్మెన్లను నియమించుకోవాలని, కొత్త వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

### సోషల్ మీడియాతో తస్మాత్ జాగ్రత్త..


ప్రజలు సోషల్ మీడియాలో తమ ప్రయాణ వివరాలను షేర్ చేయకూడదన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలన్నారు. దీంతో వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేయగలమని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండి, పోలీసులతో సమన్వయం చేస్తే చోరీలను నియంత్రించడం సులభమని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను

పోలీసులకు తెలియజేయాలన్నారు.

# బడ్జెట్ 2026పై రియల్ ఎస్టేట్ ఆశలు

**అఫోర్డబుల్ హౌసింగ్ లిమిట్ రూ.80-90 లక్షలకు పెంచాలి,వర్క్స్ కాంట్రాక్టుల జీఎస్టీ 12%కి తగ్గించాలి**

**: క్రెడాయ్ విశాఖ అధ్యక్షుడు ఈ. అశోక్ కుమార్**



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** బడ్జెట్--2026 సమీపిస్తున్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగం కేంద్ర ప్రభుత్వంపై ఆశలు పెట్టుకుంది. గృహ డిమాండ్ తిరిగి పుంజుకునేలా, నిలిచిపోయిన హౌసింగ్ ప్రాజెక్టులు మళ్లీ కదలేలా విధానపరమైన స్పష్టత ఇవ్వాలని డెవలపర్లు కోరుతున్నారు. భూముల ధరలు, నిర్మాణ వ్యయాలు గణనీయంగా పెరిగినా పన్ను పరిమితులు మాత్రం మార్కెట్ వాస్తవాలకు అనుగుణంగా మారకపోవడంతో ప్రధాన పట్టణాల్లో అనేక ప్రాజెక్టులు ఆర్థికంగా నిలబడలేని పరిస్థితి ఎదుర్కొంటున్నాయని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుత గృహధరలకు తగినట్లు పన్ను, జీఎస్టీ విధానాలను సర్దుబాటు చేయాలని, హోంబయ్యర్లు--డెవలపర్లకు లక్ష్యంగా మద్దతు చర్యలు ప్రకటించాలని రంగం డిమాండ్ చేస్తోంది. ముఖ్యంగా 'అఫోర్డబుల్ హౌసింగ్' నిర్వచనంలో మార్పులు చేయాలని, ప్రస్తుతం ఉన్న రూ.45 లక్షల పరిమితి అనేక అభివృద్ధి కారిడార్లలో ప్రాజెక్టుల అసలు ఖర్చులకు సరిపోవడం లేదని స్పష్టం చేస్తోంది. క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు ఈ. అశోక్ కుమార్ మాట్లాడుతూ "రూ.45 లక్షల అఫోర్డబుల్ హౌసింగ్ సీలింగ్ ఇప్పుడు పూర్తిగా కాలం చెల్లింది. చాలా ప్రాంతాల్లో భూమి ధరలు, నిర్మాణ ఖర్చులు పెరిగాయి. ఈ పరిస్థితుల్లో 1% జీఎస్టీ ప్రయోజనం వాస్తవాలకు సరిపోవడం లేదు" అని అన్నారు. అఫోర్డబుల్ హౌసింగ్ పరిమితిని పెంచాలని, జీఎస్టీ రేట్లలో సడలింపు ఇవ్వాలని ఆయన సూచించారు. "అఫోర్డబుల్ హౌసింగ్ లిమిట్‌ను రూ.80--90 లక్షలకు పెంచాలి. అలాగే వర్క్స్ కాంట్రాక్టులపై ఉన్న 18% జీఎస్టీని 12%కి తగ్గిస్తే ప్రాజెక్టుల సాధ్యత పెరుగుతుంది. నిలిచిపోయిన అభివృద్ధి పనులకు ఊతమిచ్చి ఇళ్ల సరఫరా కూడా పెరుగుతుంది" అని చెప్పారు.మధ్య ఆదాయ వర్గంలో తొలి సారి ఇల్లు కొనుగోలు చేసే వారికి మరింత బలమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలనేది మరో డిమాండ్. "మిడ్-ఇన్‌కమ్ సెగ్మెంట్‌లోని చాలా మంది కొనుగోలుదారులు రూ.45 లక్షల పరిమితిని మించిపోతున్నారు. దీంతో వారికి 1% జీఎస్టీ రేటు, సంబంధిత పన్ను రాయితీలు అందడం లేదు" అని అశోక్ కుమార్ వివరించారు. ఇతర డిమాండ్లలో సెక్షన్ 80EEA కింద అదనపు వడ్డీ మినహాయింపును పునరుద్ధరించడం, డెవలపర్లకు రుణ లభ్యతను మెరుగుపరచడం కూడా ఉన్నాయి. వీటితో గృహ వ్యయం తగ్గి ఈఎంఐ భారమూ తగ్గుతుందని రంగం భావిస్తోంది. హౌసింగ్‌ను ఆస్తి వర్గంగా కాకుండా 'కోర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్'గా పరిగణించాలంటూ క్రెడాయ్ కోరింది. "వేగంగా జరుగుతున్న పట్టణీకరణలో హౌసింగ్ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దీనిని కీలక మౌలిక వసతిగా పరిగణించాలి. PMAY-Urban 2.0 వంటి పథకాలతో ఉద్దేశం కనిపిస్తోంది. కానీ టియర్ 1.5, టియర్ 2 నగరాల్లో విధాన నిర్ణయాలు నేరుగా ఇళ్ల సరఫరాగా మారేందుకు ఇంకా మెరుగుదలలు అవసరం" అని అశోక్ కుమార్ తెలిపారు.




## కూనాయవలస అంగన్వాడి కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు



**తెర్లాం, జనవరి 13 (మేజర్ న్యూస్) :** కూనాయ వలస సెక్టార్ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలు 1, 2 మినీ కేంద్రాలతో పాటు జన్నివలస అంగన్వాడి కేంద్రంలో మంగళ వారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రీస్కూల్ పిల్లలు చేత వివిధ రకాల వేష ధారణ చేసి అబ్బుర మనిపించారు. కాగా ఓ బాలుడు ధరించిన హరిదాసు వేషధారణ అతను చదివే కీర్తనలు అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. బాడంగి ఐటిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వరహాలమ్మా సూపర్వైజర్ ఈశ్వరమ్మ ఆదేశాల మేరకు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు వి.సింహాచలం లక్ష్మి తదితర కార్యకర్తలతో పాటు ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం-ఎరుకులపాకలలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్



**బాడంగి, జనవరి 13, మేజర్ న్యూస్ :** మండలం లోని లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం, ఎరుకుల పాకల గ్రామాల్లో మంగళవారం ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ పాలవలస పార్వతి, వైస్ ఎంపీపీ పాలవలస గౌరు వారి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, ప్రతి వీధిలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అలాగే గ్రామం మొత్తం వీధి దీపాలను ఏర్పాటు చేసి పరిసరాలను శుభ్రంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వైస్ ఎంపీపీ పాలవలస గౌరు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్

**- సబ్ ట్రెజరీ అధికారి పద్మనాభం**



**బొబ్బిలి, జనవరి 13 (మేజర్ న్యూస్) :** గౌరవ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే యంవోయు కుదుర్చుకున్నారు. అలాగే శాలరీ ప్యాకేజ్ లో గల ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా ఈ ప్యాకేజీ వర్తిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ 10 లక్షల నుండి 50 లక్షలు, యాక్సిడెంట్ కవర్ కోటి రూపాయలు, పర్మినెంట్ డిజబిలిటీ కోటి రూపాయలు, గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ 10 లక్షలు. కావున ప్రతి ఒక్కరూ మీకు దగ్గరలో ఉన్నటువంటి ఎస్బిఐ ని సంప్రదించి శాలరీ ప్యాకేజ్ ద్వారా ఇన్సూరెన్స్ పొందగలరని సబ్ ట్రెజరీ అధికారి పద్మనాభం తెలిపారు.

# ఉపాధి హామీ చట్టంతో కూలీలుకు కొత్త చిక్కులు!

**- కొత్త చట్టంతో వ్యవసాయ సీజన్లో ఉపాధి పనులకు చెక్.! - ప్రయారిటీ పనులు పేరుతో వంద రోజుల లక్ష్యానికి తూట్లు!**

**- ఏబై రోజులే పూర్తి కావు 125 రోజులుతో ఏమిపని!**



**మెరకముడిదాం జనవరి 13 మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కొత్త చట్టంతో కూలీలు బెంబేలెత్తిపోతున్నారు. "విబి జీ రాం జీ" పేరుతో వచ్చిన కొత్త చట్టంలో ఉన్న నిభందనలు కూలీలకు గుదిబండగా మారాయి. సకాలంలో కూలీలకు పని కల్పించ కుంటే కూలీలకు జీవన భృతి ఇవ్వాలన్న నిబంధనను కొత్త చట్టంలో తీసేశారని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు వ్యవసాయ పనులు సీజన్లో కూలీలకు పనులు కల్పించకూడదని కొత్త చట్టంలో నిబంధనలు ఉండడం తో ఈ రెండింటితో కూలీలు ఆవేదన చెందుతున్నారు. పనులు దొరకని పల్లెల్లో బ్రతుకు తెరువు కోసం చేసేదే ఈ కరువు పని. చాలా గ్రామాల్లో కూలీలపై భూస్వాములు ఆధిపత్యానికి గండి కొట్టింది కూడా ఈ కరువు పనే. కరువు పనిగా, పిలుచుకునే ఈ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం స్థానంలో కొత్తగా "విబి జీ రామ్ జీ" చట్టం వచ్చింది. పేరు మాత్రమే కాకుండా చట్టంలో కీలక అంశాలు మారిపోవడంతో కూలీల్లో అయోమయం, అనుమానం మొదలైంది. పాత చట్టం ప్రకారం ఇప్పుడున్న జాబు కార్డుకు ఇస్తున్న వంద రోజుల పని దినాలలో సంవత్సరం పొడవునా కూలీలకు అధికారులు పని కల్పించినా, ఒక్కొక్క జాబ్ కార్డునకు కనీసం 50 శాతం రోజులు కూడా పూర్తి కావడం లేదని తెలుస్తోంది. అలాంటప్పుడు కొత్త చట్టంలో జాబ్ కార్డునుకు 125 రోజులు పని దినాలు కల్పించడంలో ఉపయోగలేదని కూలీలు పెదవి విరిస్తున్నారు. ఆ పెంచిందేదో కూలి రేట్లు పెంచితే కూలీలకు ప్రయోజనం కలుగుతుంది కదా! అంటూ అధికారులను నిలదీస్తున్నారు. కొత్త ఉపాధి హామీ చట్టాలు ఎన్ని చేసినా ఇప్పుడున్న100 రోజుల పనినే అధికారులు పూర్తి చేయించలేనప్పుడు కొత్త చట్టం ప్రకారం వచ్చే 125 రోజుల "లక్ష్యం" ఎలా నెరవేర్చగలరని విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఇప్పుడు వస్తున్న ఉపాధి హామీ కొత్త చట్టంతో మరిన్ని చిక్కులు ఉపాధి కూలీలకు రాబోతున్నాయని కూలీల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. పాత చట్టంలో ప్రభుత్వం ఇప్పటివరకు కల్పించిన వంద రోజుల పని దినాలతో ఏడాదికాలంగా పని కల్పించినా 50 రోజులు పనిదినాలు కూడా పూర్తి కావడం లేదు. దీనికి కారణాలు అనేకం ఉన్నాయి. శ్రమకు తగ్గ వేతనం రాని పనులు చేయాలని అధికారులు టార్గెట్స్ ఫిక్స్ చేయడం ఒక కారణం అయితే, కూలీలకు సకాలంలో డబ్బులు రాక, అర్ధ సంవత్సరం దాటిన వేతనం అందక పోవడం ఇంకొక కారణంగా ఉంది. ప్రస్తుత గణాంకాల ప్రకారం చూస్తే మండలంలో 15,557 జాబ్ కార్డులు ఉండగా, అందులో వినియోగంలో ఉన్నవి 14,604 కార్డులు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జాబ్ కార్డు ఒక్కంటికి 100 రోజుల పని దినాలు ఉండగా సగటున సరాసరి 50 శాతం రోజులు మాత్రమే వినియోగంలోకి వచ్చాయని సమాచారం. అంటే 100 రోజుల్లో సగానికి, సగం అనగా 50 రోజులు పని దినాలు కూలీలు పని చేయకుండా మిగిలిపోతున్నాయి. అలాంటప్పుడు పాత చట్టంలోని100 రోజుల పని దినాలను125 రోజులుగా పెంచిన చట్టం వలనఎలాంటి ఉపయోగం లేదని ఉపాధి కూలీలు పెదవి విరుస్తున్నారు. దీనికి తోడు ఉపాధి హామీ కొత్త చట్టంతో కొత్త చెక్కులు వస్తాయి తప్ప ఒరిగేదేమీ లేదని ఉపాధి కూలీలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. "మూలిగే నక్క పై తాటి పండు పడినట్లు" ఇప్పుడు వచ్చిన "వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషను పేరుతో వచ్చిన చట్టంతో వ్యవసాయ సీజన్ లో పనిచేయకూడదు అన్న నిబంధన ఉపాధి కూలీలుకు గొడ్డలి పెట్టుగా పరిణమించింది పాత చట్టంలో ఉన్న వంద రోజులు పని పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోకుండా, పని దినాలు పెంపుతో ఉపయోగం లేదని తెలుస్తోంది. ఆ వంద రోజులు పనికే దిక్కు, దివానం లేక,మండలంలో సగటున ఒక జాబ్ కార్డు ఏడాది కాలములో వంద రోజులు పనిచేయాల్సి ఉండగా అందులో సగటున 50 రోజులు పని మాత్రమే అధికారులు కల్పిస్తున్నారు. దీని ప్రకారం ప్రతి జాబ్ కార్డు పాత చట్టంలోని వంద రోజులు పని 50 రోజులు మిగిలిపోతున్నట్లు ప్రస్తుత ఉపాధి పనులు అమలు జరిగిన గణాంకాలు ప్రకారం తెలుస్తోంది. ఒంటరి మహిళలకు అయితే ఏకంగా సగానికి, తక్కువగానే పని దినాలు మిగిలిపోతున్నట్లు సమాచారం. కూలీలకు పూర్తి పని కల్పించడంలో అధికారులు శ్రద్ధ తీసుకోనంత వరకు 125 రోజులు కాదు కదా 200 రోజులు రోజులు పని కల్పించినా, వృధా ప్రయాస గానే మిగిలిపోతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టం కల్పించిన పని దినాలను పూర్తి చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాంటప్పుడే ఉపాధి కూలీలకు మేలు జరుగుతుందని ముక్తకంఠంతో ఘోషిస్తున్నారు.

## మార్కెట్ కమిటీ కార్యాలయ మౌలిక వసతులపై చర్చ



పూసపాటిరేగ, జనవరి 13, మేజర్ న్యూస్: మార్కెట్ కమిటీ కార్యాలయ వసతుల మెరుగుపరిచేందుకు పాలకవర్గం తీర్మానించింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం కమిటీ చైర్మన్ గేదెల గాయత్రి అధ్యక్షతన మంగళవారం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు సమావేశానికి హాజరై వసతులపై చర్చించారు. మార్కెట్ కమిటీకి పుష్కలంగా నిధులు ఉన్నందున మార్కెట్ కమిటీ కార్యాలయం లో సమావేశ మందిరం తో పాటు ప్రత్యేక మరుగుదొడ్లు కూడా లేనందున వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న స్థలాన్ని సర్వే చేయించి పక్కా ప్రహరీ గోడను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ విషయమై కలెక్టర్ తో పాటు ఆర్డీవో దృష్టి కూడా తీసుకువెళ్లి పక్క సర్వే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సభ్యులు ఎమ్మెల్యే మాధవి బంగార్రాజు దృష్టికి తీసుకువెళ్లడంతో దీనిపై ఉన్నతాధికారులను కలిసి చర్యలు కు తమ వంతు కృషి చేయునట్లు ఈ సందర్భంగా సభ్యులకు వివరించారు. అంతకుముందు మార్కెట్ కమిటీ జమ ఖర్చులపై కమిటీ కార్యదర్శి సతీష్ చదివి వినిపించగా అనంతరం మార్కెట్ కమిటీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## అట్టహాసంగా ప్రారంభమైన వాలీబాల్ పోటీలు

**- పోటీలను ప్రారంభించిన చూడమ్మ అగ్రహారం యువ నాయకుడు రమణ**



**పూసపాటిరేగ, జనవరి 13, మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు లోను కాకుండా క్రీడల్లో నైపుణ్యం పెంచే విధంగా చూడమ్మ అగ్రహారం పంచాయతీకి చెందిన యువ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ గొర్ల రమణ యువతను ప్రోత్సహిస్తూనే ఉన్నారు. సంక్రాంతి శోభను పురస్కరించుకొని ఇప్పటికే గత రెండు రోజులుగా రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల తెదేపా ఇంచార్జ్ కర్రోతు బంగారు రాజు చేతుల మీదుగా క్రికెట్ పోటీలను ప్రారంభించగా, 8 జట్లు పాల్గొన్న ఈ పోటీలలో గ్రైతుల చోడవరం విన్నర్స్ గాను, చోడమగ్రహారం రన్నర్స్గాను నిలిచారు. క్రికెట్ పోటీలు పూర్తి కావడంతో క్రీడల ఆర్థిక నిర్వాహకుడు, మాజీ ఉపసర్పంచ్ గొర్ల రమణ వాలీబాల్ పోటీలకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ పోటీలు పూర్తయ్యాక, మహిళల రంగవల్లుల పోటీలను కూడా నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారురాజు చేతుల మీదుగా బుధవారం సాయంత్రం విజేతలకు నగదు ప్రోత్సాహకాలతో పాటు మహిళలకు ఎలక్ట్రానిక్ కిచెన్ సామాగ్రి అందించడం జరుగుతుందని క్రీడల ఆర్థిక నిర్వాహకులు గొర్ల రమణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పంచాయతీ అధ్యక్షుడు గుడివాడ అప్పల నరసయ్య, కలిగట్ల కూర్మారావు, చందక ఆనంద్ కూడా పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**పోలాకి, జనవరి 13, మేజర్‌న్యూస్:** సూర్య పత్రిక 19 వసంతాలు పూర్తి చేసుకున్న వార్షిక క్యాలెండర్లను యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక గత 19 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా నడుస్తుందని ఈ పత్రిక అధినేతకు మరియు సూర్య పత్రిక సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న మండల అధ్యక్షులు ఉలకలాపు రవి, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గ రమణయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు,మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, మండల రైతు విభాగ అధ్యక్షులు వాకముల్ల చక్రధర్ రావు , మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్,మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, ఎంపీటీసీలు కోట జోగినాయుడు , పంగ శ్రీరాములు, జిల్లా యూత్ కార్యదర్శి పాగోటి గోవింద, అంపోలు సుధ, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్, బగ్గు సింహాచలం ధర్మాన శ్రీనివాస్, నేతింటి వెంకటరమణ , మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్, పంచిరెడ్డి శివ, గోవింద, పోలాకి సూర్య పత్రిక విలేకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలకు జెమ్స్, కిమ్స్ చేయూత

**– ఉత్సవాల నిర్వహణకు రూ. 2 లక్షల విరాళం అందజేత**



**శ్రీకాకుళం, జనవరి 13, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న అరసవల్లి రథసప్తమి వేడుకలకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని, ఈ విరాళాలను భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఉత్సవాల బ్రాండింగ్ కోసం వినియోగిస్తామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జెమ్స్, కిమ్స్ ఆసుపత్రుల ప్రతినిధులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రథసప్తమి ఉత్సవాల నిర్వహణ కోసం కిమ్స్, జెమ్స్ తరపున రెండు లక్షల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. సమాజానికి వెలుగునిచ్చే భాస్కరుడి ఉత్సవాల్లో వైద్య రంగం తరపున భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషికి తమ వంతు తోడ్పాటును అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం ఇతర రంగాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ ఈ సందర్భంగా కిమ్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ గూడెన సోమేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ కల్యాణ్ బాబు, జెమ్స్, కిమ్స్ ఆసుపత్రుల ప్రతినిధులు డాక్టర్ హేమంత్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రవి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన పట్నాల రాహుల్, సునీల్ కాంతి దంపతులు

**– రక్తదానం చేసి, స్ఫూర్తిప్రదాతలుగా మారి ..**



**శ్రీకాకుళం, జనవరి 13, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణానికి చెందిన పట్నాల రాహుల్, సునీల్ కాంతి దంపతులు, తలసిమియా బాధిత పిల్లల కొరకు రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో మంగళవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలు మాట్లాడుతూ తలసెమియా పిల్లలు కొరకు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేయాలని, తలసీమియా, సికిల్ సెల్మియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రాణదానం చేయాలన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్ రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా ప్రతి మంగళవారం, ఇతర అవసరమైన రోజులలో ఉచితంగా రక్త మార్పిడి జరుగుతుందని, రక్త కొరత కారణంగా, బాధితులకు సకాలంలో అవసరమయ్యే రక్తాన్ని అందించటం కష్టతరంగా ఉందని, దాతలు మానవత్వంతో స్పందించి, రక్తదాన శిబిరాలు విరివిగా ఏర్పాటు చేసి, చిన్నారులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం నేటి రక్తదాతలు, స్ఫూర్తిప్రదాతలకు ప్రశంస పత్రం, బంగారుపతకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఏవో ఏ. నర్సింగరావు, ప్రతినిధులు కే సత్యనారాయణ, పి సుజాత, జి.రమణ, ఎన్. ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బగ్గు..



**అరసవల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ ఆకస్మిక మరణం పట్ల నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీకాకుళం పట్టణంలో, అరసవిల్లి వారి స్వగృహంలో ఉంచిన గుండ అప్పల సూర్యనారాయణ పార్థివ దేహానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గుండ అప్పల సూర్యనారాయణ ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా, మంత్రిగా ప్రజల మన్ననలు పొందారని, ఆయన సేవలు జిల్లా రాజకీయ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి మరణం రాజకీయ రంగానికి, ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు తీరని లోటని అన్నారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ,సహచర శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ , ఎస్పీ ,జిల్లా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గుండ అప్పల సూర్యనారాయణ కు నివాళులు అర్పించారు.




## రాష్ట్ర ప్రజానీకానికి భోగి పండుగ శుభాకాంక్షలు

**: మంత్రి అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, జనవరి 13, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. భోగి పండుగ అనేది వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు జీవితంతో విడదీయరాని పండుగగా నిలిచిందని పేర్కొన్నారు. పాత కష్టాలను వదిలి, కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని భోగి మనకు సందేశం ఇస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తూ పాలన సాగిస్తున్నారని, వ్యవసాయం, సాగునీరు, మౌలిక వసతులు, పరిశ్రమల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి అవసరమైన నిధులు, ప్రాజెక్టులు సాధిస్తూ అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పంటలకు గిట్టుబాటు ధరలు, సాగునీటి సదుపాయాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికత ద్వారా రైతులకు మరింత మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అచ్చెన్నాయుడు గారు స్పష్టం చేశారు. ఈ భోగి పండుగ రాష్ట్ర రైతులకు మంచి ఫలితాలు తీసుకురావాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## పేకాట,కోడి పందాలు, డొక్కు ఆట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపిఎస్,.**



**శ్రీకాకుళం, జనవరి 13, మేజర్‌న్యూస్:** రానున్న సంక్రాంతి పండుగను శాంతియుతంగా, ఆనందంగా జరుపుకోవాలని, అయితే పండుగను ఆసరాగా చేసుకుని పేకాట, కోడి పందాలు, డొక్కు ఆట, జూదం, బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పేకాట, కోడి పందాలు వంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై మాత్రమే కాకుండా, వాటిని నిర్వహించిన నిర్వాహకులు, సహకరించిన వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. జూదం, కోడి పందాలు, బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలపై ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కోడి కత్తుల తయారీ, విక్రయాలు, రవాణా చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కోడి పందాలు నిర్వహించిన వారిపై, అందులో పాల్గొన్న వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉన్నట్లయితే, ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలకు లేదా జిల్లా ఎస్పీ (శ్రీకాకుళం) : 6309990800, స్పెషల్ బ్రాంచ్ సీఐ : 6309990886, పోలీసు కంట్రోల్ రూమ్ : దయల్ 112,పోలీసు వాట్సాప్ నెంబర్ : 6309990933 కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

# దేశ శ్రమజీవుల సమరశంఖం సిపిఐ వందేళ్ల ప్రస్థానం

**సిపిఐ. రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిల్ల పైడిరాజు**

**మధురవాడ, జనవరి 13, మేజర్‌న్యూస్:** భారతదేశ శ్రమజీవుల సమరశంఖం సిపిఐ వందేళ్ల ప్రస్థానమని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిల్ల పైడిరాజు తెలిపారు. పార్టీ శతవసంతాల వేడుకలు ముగింపు జనవరి 18 వ తేదిన ఖమ్మం లో నిర్వహిస్తున్నామని ప్రజలు, కార్మిక కర్శకులందరు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరుతూ మంగళవారం జీవీఎంసీ 7 వ వార్డు మల్లయ్యపాలెంలో కరపత్రాలు విడుదల చేసి ఇంటి ఇంటికి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా పైడిరాజు మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని, దున్నే వాడికేభూమి, భూ సంస్కరణలు అమలు, రాజభరణాలు రద్దు, బ్యాంకులు జాతీయకరణల కోసం ఉద్యమాలు నిర్వహించి విజయం సాధించినదని, నైజాం నవాబును, దొరలు చేస్తున్న అకృత్యాలకు వ్యతిరేకంగా మహోత్తర తెలంగాణా పోరాటం చేసి 4 వేల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పోగుట్టుకుని విజయం సాధించినదన్నారు. వామపక్ష పార్టీలు కృషితో ఏర్పాటైన "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర



బీజేపీ ప్రభుత్వం జీ రాం జీ గా పేరు మార్చి ఆ పథకాన్నే నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతున్నదన్నారు. పార్టీ వంద సంవత్సరాల వేడుకలను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ కార్యకర్తలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి బేగం, ఏరియా పార్టీ కార్యదర్శి వి సత్యనారాయణ, కె రాములమ్మ, జగ్గస్వామి, రాం మహేష్ తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ బాధితుల కు నష్ట పరిహారం



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధికి సహకరిస్తూ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందించడం జరుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన పెందుర్తిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, బల్ల శ్రీనివాసరావు లతో కలిసి వేపగుంట నుండి పినగాడి రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి నష్టపరిహార చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. వేపగుంట నుండి పినగాడి వెళ్లే మార్గం లో మాస్టర్ ప్లాన్ ప్రకారం విస్తరణ పనులు చేపట్టామని, అందులో ఆస్తులు కోల్పోయిన 37 మందికి సుమారు 30,44,905/- రూపాయల చెక్కులను నష్టపరిహారాన్ని పెందుర్తి శాసనసభ్యులతో కలిసి అందించామని తెలిపారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని వేపగుంట నుండి పెందుర్తి వెళ్లే మార్గంలో ఎన్నో సంవత్సరాల నుండి రోడ్డు విస్తరణ చేయకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడడంతో పాటు రోడ్డు చాలావరకు మరమత్తులకు గురైందని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన 37 మందికి సుమారు రూ. 30.5 లక్షలు నష్టపరిహారాన్ని అందించామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పెందుర్తి జోనల్ కమిషనర్ హెచ్.శంకర్రావు, డిసిపి రామలింగేశ్వర రెడ్డి, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సచివాలయం కార్యదర్శులు పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెన్సస్-2027 నిర్వహణకు పూర్తిస్థాయిలో సిద్ధం



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లాలో సెన్సస్--2027 (జనగణన) కార్యక్రమాలను పూర్తిగా పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. మంగళవారం అమరావతి నుంచి ఇన్చార్జి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. రావత్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జనగణన కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సెన్సస్ కార్యక్రమం ఆరు నెలల నుంచి ఏడాది వరకు సాగే అవకాశం ఉందని, అధికారులు, సిబ్బంది ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని ఇన్చార్జి సీఎస్ చెప్పారు. కాగితరహితంగా, డిజిటల్ యాప్ ద్వారా నిర్వహించాలన్నారు. సెన్సస్ ప్రక్రియను రెండు దశల్లో అమలు చేయనున్నట్లు వివరించారు. స్టేజ్-1లో హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్, ఫేజ్-2లో జనాభా గణన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సెన్సస్ డైరెక్టర్ జె. నివాస్ అధికారుల పాత్రలు, బాధ్యతలు, నియమ నిబంధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో జనాభా లెక్కల అధికారిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారని, అదనపు జనాభా లెక్కల అధికారులుగా తహశీల్దార్లు వ్యవహరిస్తారని చెప్పారు. జీవీఎంసీ పరిధిలో ప్రిన్సిపల్ అధికారిగా జీవీఎంసీ కమిషనర్ ను నియమించినట్లు తెలిపారు. జెడ్సీలు ఇన్చార్జి జనాభా లెక్కల అధికారులుగా ఉంటారని వివరించారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వీసీలో ఆయనతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# 19న వీధి విక్రయదారుల నగర కమిటీ ఎన్నిక

## -జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** విశాఖ నగర వీధి విక్రయదారుల కమిటీ 2025-28 (మూడు సంవత్సరాల కాల వ్యవధి) కోసం నూతన కమిటీ ఎన్నిక ఈ నెల19న సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో లాటరీ పద్ధతి ద్వారా నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో జీవీఎంసీ అదనపు కమిషనర్ (జనరల్), ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి), ఎన్నికల అధికారి సమక్షంలో ఎన్నిక ప్రక్రియ జరుగుతుంద న్నారు. నగర కమిటీ ఎన్నిక కోసం గతేడాది డిసెంబర్ 6న విడుదలైన పేపర్ ప్రకటన తదుపరి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు హాజరు కావాలని కమిషనర్ కోరారు.

# పంచాయతీ నిధులతో పలు అభివృద్ధి పనులు

**పద్మనాభం, జనవరి 13, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి నిరుపమ దేవి పర్యవేక్షణలో పలు అభివృద్ధి పనులు చేసినట్లు సర్పంచ్ మొకర లక్ష్మీ భవానీ తెలియజేశారు. ఎస్సీ రెల్లి కాలనీ పల్లా రమణ ఇంటిదగ్గర నుండి కర్రి అప్పలనాయుడు ఇంటి వరకు నవంబర్ 18 వ తారీఖున సుమారు 110 మీటర్లు డ్రైనేజ్ వేసినట్లు తెలియజేశారు. నవంబర్ 25న సురాల అప్పలనాయుడు ఇంటి దగ్గర నుంచి సురాల రవి ఇంటి వరకు సుమారు 90 మీటర్లు సీసీ డ్రైనేజ్ వేసినట్లు తెలియజేశారు. . మొకర అప్పలనాయుడు ఇంటి దగ్గర నుంచి మొకర నాగ ఇంటిదగ్గర వరకు నవంబర్ 30వ తేదీన సి సి రోడ్డు ను నిర్మాణం పూర్తి చేసినట్లు తెలియజేశారు.జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ



త్రాగునీరు పైపులు వేసే క్రమంలో సిసి రోడ్డును పైపులైను కొరకు ఒక ప్రక్క త్రవ్వటం వల్ల గుంతలు ఏర్పడినాయని, దాన్ని పూడ్చడం కొరకు నల్లి సూరప్పడు ఇంటి దగ్గర నుండి పైడితల్లమ్మ గుడి వరకు జనవరి 11 వ తేదీన సి సి రోడ్డు గుంతలను కాంక్రీట్ తో పూడ్చినట్లు తెలిపారు.

# ఐస్ స్కేటింగ్‌లో విశాల్ ఆనంద్ ముత్యాల ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 13, మేజర్‌న్యూస్:** ఆంధ్ర వైద్య కళాశాల విద్యార్థి విశాల్ ఆనంద్ ముత్యాల. 3వ సంవత్సరం ఏం బి బి ఎస్ (2022) బ్యాచ్‌కు చెందిన విద్యార్థి ఈ నెల 18 నుండి 28 వరకు లడక్‌లో జరగనున్న ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ ఐస్ స్కేటింగ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వి. ఎస్. ఎం. సంధ్యా దేవి, క్రీడల ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆర్. సునీల్ కుమార్. ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. ఎస్. ఎన్. పాత్రుడు విశాల్ ఆనంద ముత్యాల విజయాలకు అభినందనలు తెలిపారు.

# ఈనెల 14 నుంచి ఏ యూ గేట్ మూసువేత




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 13, మేజర్‌న్యూస్:** ఈ నెల 14 నుంచి 18 వరకు పొంగల్ హాలిడేస్ నేపద్యంలో ఏ యూ మెయిన్ గేట్ తప్ప అన్ని గేట్స్ మూసి వేయడం జసరుగుతుందని ఏయూ అధికారులు ప్రకటించారు.

# మకర సంక్రాంతి భోగి కనుమ పండగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



**తగరపువలస, జనవరి 13, మేజర్‌న్యూస్:** సూర్య భగవానుడు ఉత్తరామాయణం లోకి ప్రవేశించే ఈ పర్వదినం,కొత్త పంటల రాకను,ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే సందర్భం.ఇది మన సంస్కృతి సాంప్రదాయాలు కు నిలువుటద్దం.ఈ పండుగలు సందర్భంగా కష్టించి పనిచేసే రైతులకు,మనకు అన్నం పెట్టే పకృతి మాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని,మీ కుటుంబ సభ్యులు అందరిలో ఆనందం సంతోషం వెల్లివిరియాలని, సుఖశాంతులు,సిరి సంపదలు పెరగాలని,నూతన మార్పులుతీసుకువచ్చి శాంతి శ్రేయస్సులు ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ప్రజలకు నాయకులు కార్యకర్తలు కు శంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను.

# తప్పిపోయిన యువతిని కుటుంబం చెంతకు చేర్చిన పీఎం పాలెం పోలీసులు



**మధురవాడ, జనవరి 13, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీస్ కమీషనరేట్ పి.ఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువతి కనిపించుట లేదని వచ్చిన పిర్యాదు మేరకు, పి.ఎం పాలెం పోలీస్ వారు సదరు యువతి కోసం విస్తృతంగా గాలించి, ఆమె ఆచూకీ కనుగొని యువతిని కుటుంబ సభ్యులుకు మంగళవారం క్షేమంగా అప్పగించారు. విధినిర్వహణలో చాకచక్యంగా వ్యవహరించిన పి.ఎం పాలెం పోలీస్ సిబ్బందిని నగర సీపీ డా.శంఖబ్రత బాగ్చి అభినందించారు.




## ఎన్టీఆర్ ఆసుపత్రిలో భవనాల నిర్మాణాలకు

### : ఎమ్మెల్యే కొణతాల స్థల పరిశీలన



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 13, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ నందు నూతనంగా ఆర్ హెచ్ ఐ మిగ్నేసిత ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో సిఎస్ఆర్ నిధులు సుమారు 1 కోటి 40 లక్షల రూపాయలతో డి అడిక్షన్ సెంటర్, మదర్ ఫీడింగ్ అండ్ వెయిటింగ్ హాల్ మరియు మోడరన్ మార్చురీ రూమ్ మూడు భవనాల మంజూరైన సందర్భంగా ఆర్ హెచ్ ఐ మిగ్నేసిత మేనేజ్మెంట్ , హాస్పిటల్ అధికారులు, అభివృద్ధి కమిటీ తో సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ . ఈ నూతనంగా నిర్మించే భవనాలు యొక్క ప్లానింగ్, స్థల పరిశీలన, తాత్కాలిక మార్చురీ స్థల పరిశీలన సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. అనంతరం హాస్పిటల్ యొక్క అత్యవసర విభాగాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు కోసం వైద్యులను, రోగులను వివరాలు అడిగి తెలుసుకుని పరిశుభ్రమైన వాతావరణంతో కూడిన, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, డాక్టర్ డి డి నాయుడు పాల్గొన్నారు .

## ఎర్రవరంలో పంచాయతీ రోడ్డుకి అడ్డంగా జనసేన కార్యకర్తలు వ్యాన్ అడ్డగింత

### - గ్రామ ప్రజలు గడ్డి డాక్టర్లు కు అడ్డంగా జనసేన కార్యకర్తలు బొలెరో వ్యాన్



**అచ్చుతాపురం, జనవరి 13, మేజర్‌న్యూస్:** మండలంలో ఎర్రవరం గ్రామంలో పంచాయతీ రోడ్లకు అడ్డంగా నిలిపివేసిన బొలెరో వ్యాన్ ను అదే గ్రామానికి సంబంధించిన రైతులు గడ్డి డాక్టర్లు తీసుకెళ్లకుండా అడ్డంగా పెట్టిన ఎర్రవరం జనసేన కార్యకర్తలు పంచాయతీ సి.సి రోడ్లు అడ్డంగా గడ్డి డాక్టర్ కుముందున బొలెరో వ్యాను ఉండటం వల్ల సిసి రోడ్డుకి అడ్డంగా గడ్డి ట్రాక్టర్ రోడ్డుకు అడ్డంగా ఉండటం వలన అలాగే గ్రామ పంచాయతీ ఆఫీసు కి మరియు జగన్ అన్న కాలనీ కి వెళ్ళే దారి కావున, గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు గ్రామస్తులు. ఎంతమంది చెప్పిన వినిపించుకోని జనసేన కార్యకర్తలు జనసేన కార్యకర్తలు ఇటువంటి ఇబ్బందులు పెట్టి గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు రావడం వల్ల ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరుపు విజయకుమారు కు చెడ్డ పేరు తెస్తున్నారని అలాగే అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు అగ్గాల భాస్కరరావు వలన గ్రామంలో ప్రతి చిన్న విషయంలో ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు అయినా వంటి సెక్రెటరీ, ఎంపిడిఓ, పోలీస్ శాఖ వారు ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ముక్కుముడిగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మత్స్యకారులకు తీపి కబురు



### - రెండు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు మంజూరు

### : హోం మంత్రి అనిత చొరవతో నిర్మాణానికి టెండర్లు

**నక్కపల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. నక్కపల్లి మండలం రాజయ్యపేట, దొండ వాక గ్రామాల్లోకి ఫిష్ లాండింగ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లను ఆహ్వా నించింది. రాజయ్యపేట రూ.17.9 కోట్లు, దొండవాక రూ..16.58 కోట్ల అంచాలతో ఫిష్ లాండింగ్ సెంటర్ ల నిర్మాణానికి ఏపీ మారిటైమ్ బోర్డు టెండర్లను పిలిచింది. ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల మంజూరుకు హోం మంత్రి అనిత చూపించిన చొరవతో మత్స్య కారుల జీవి తాలు మారబోతున్నాయి. ఈ రెండు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు పూర్తి అయ్యి అందుబాటులోకి వస్తే మత్స్యకారులకు పుష్కలమైన ఉపాధి ఇక్కడే దొరుకు తుందని అంతటా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ రెండు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు తీసుకురావడం లో మంత్రి అనితమ్మ క్రుషి ఎంతో ఉందనీ మత్స్యకారులు అన్నారు. ఈ సందర్భశీగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్, హోమ్ మంత్రి అనితమ్మ మత్స్యకారులు పిక్కి శ్రీనివాసరావు, కొర్లయ్య, కోదండరావు, గోసాల చినతాతారావు, పేర్ల శ్రీను, వీ.శివ, యస్.అప్పలరాజు, గంగరాజు, కోవిరి వెంకటేష్, రాము తధితరులు ఉన్నారు.

## బెల్ట్ షాపులు ఆచూకీ కోసం గ్రామాలను జల్లెడ పట్టిన పోలీసులు

సూర్య ఎఫెక్ట్



**రావికమతం, జనవరి 13, మేజర్‌న్యూస్:** రావికమతం కొత్తకోట ఎస్సైలు మండలంలో బెల్ షాపులు ఆచూకీ కోసం మంగళవారం గ్రామాలను జల్లెడ పట్టారు. సంక్రాంతికి బెల్ట్ షాపులు ఏర్పాటుకు రంగం సిద్ధం శీర్షికన మంగళవారం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనానికి రావికమతం ఎస్సై ఎం రఘువర్మ, కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ లు స్పందించారు. ఈ మేరకు సిబ్బందితో మేడివాడ, కొత్తకోట, టి. అర్జాపురం తదితర గ్రామాల్లో కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, హొటల్స్ తనిఖీ చేశారు. ఎటువంటి లైసెన్సు లేకుండా మద్యం అమ్మడం నేరమని దుకాణాల యజమానులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఒక దుకాణ యజమానిపై కేసు నమోదు చేశారు.

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు



### - చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్:** మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హృదయపూర్వక శుభాకాంక్షలను మంగళవారం తెలియజేశారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతులు, ఆనందాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పండుగ ముసుగులో జరిగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఎస్పీ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. పండుగ ముసుగులో జరిగే కోడిపందేలు, జూదం వంటి సామాజిక అరిష్టాలపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతుందన్నారు. పందేల నిర్వహణకు అవకాశం ఉన్న మారుమూల ప్రాంతాలు, పొలాలపై నిరంతరం డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు 24/7 పర్యవేక్షిస్తాయన్నారు.కోడిపందేలకు కత్తులు కట్టడం, భారీ ఎత్తున బెట్టింగ్‌లు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ?పందేల ముసుగులో నిర్వహించే పేకాట, గుండాట, కోసు వంటి జూద క్రీడలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. సాంప్రదాయం పేరిట జీవ హింసకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, పందేలలో వాడే కోళ్లు, కత్తులు, నగదును తక్షణమే స్వాధీనం చేసుకుంటామన్నారు.నిందితులపై అవసరమైతే రౌడీ షీట్లు తెరిచేందుకు కూడా వెనుకాడబోమని ఎస్పీ హెచ్చరించారు. యువత ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఎస్పీ సూచించారు. సరదా కోసం చేసే పనులు జీవితకాలం ఇబ్బందులకు గురిచేస్తాయని గుర్తు చేశారు."చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదని, సాంప్రదాయాలను గౌరవిస్తూ, చట్టబద్ధంగా పండుగను జరుపుకుందామని, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి." అని, మీ పరిసరాల్లో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయ అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు.

## పందేలకు పోలీసులు నో...అయినా జనసేన టిడిపి నేతలు పై ...

### - పోలీసు ఆదేశాలు బేఖాతరు చేసి బరులు సిద్ధం - వెంకటాపురం, చోడపల్లిలో పోటీపోటీ బరులు



అచ్యుతాపురం, జనవరి 13 మేజర్.. న్యూస్: రాంబిల్లి మండలం వెంకటాపురంలో జనసేన,అచ్యుతాపురం మండలం చోడపల్లిలో కోడి పందెల గుండాట బరులు. పోలీసు ఉత్తర్వులు ఉల్లంఘించారు.ఒక్కో బల్లకు 5 లక్షలు.. మొత్తం 75 లక్షలు1 నుంచి 15 గుండాట బల్లలు ప్లాన్. మూడు రోజుల్లో 75 లక్షలు చేతులు మారనున్నాయి. లక్షల అడ్వాన్స్ ఇప్పటికే వసూలు.మద్యం షాపులు, భారీ జూదం ప్లాన్నరుల వద్ద మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు. గుండాటతో పాటు భారీ జూదం నిర్వహణకు మంతనాలు.పార్టీల మధ్య కుమ్ములాటలు మొదలుపోటీతో టీడీపీ-జనసేన నేతల మధ్య గొడవలు. ఒక్కటి జరిగితే రెండూ ఆగిపోతాయని టెన్షన్.పోలీసులకు తలనొప్పి.. గతంలో సస్పెన్షన్లు




## గుండ అప్పల సూర్యనారాయణ కుటుంబానికి ఎమ్మెల్యే నిమ్మక పరామర్శ

**పాలకొండ, మేజర్ న్యూస్ :** గుండ అప్పల సూర్య నారాయణ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యనారాయణ మృతి నన్ను కలిసి వేసిందని మంచికి మారుపేరుగా తన రాజకీయ జీవితంలో ఎటువంటి మచ్చలేని మంచి మనిషని అలాంటి మనిషి మరణం చాలా బాధాకరమని కుటుంబ సభ్యులు దగ్గర విచారం వ్యక్తం చేశారు. ఈయనతో పాటు కర్నెన అప్పలనాయుడు, మజ్జి నవీన్ తదితరులు వున్నారు.



# సంబరంగా సంక్రాంతి ఎండ్ల పందాలు పోటీలు

- పోటీలను ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి - జనసంద్రమైన ఏ వెంకంపేట గ్రామం
- చెట్టు పుట్ట ఎక్కి వినోదాన్ని తిలకించి వేలాది ప్రజానీకం - నియోజకవర్గం నలుమూలల నుండి పోటీల్లో పాల్గొన్న రైతాంగం
- ముఖ్యఅతిథిగా హాజరైన బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన తదితర రాజకీయ ప్రముఖులు - విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మంత్రి సంధ్యారాణి
- ఎడ్ల బండ్ల పందాలలో ప్రథమ స్థానం కైలాసం చేసుకున్న మండలంలో కన్నంపేట







**మక్కువ, జనవరి 13,(మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , సాలూరు నియోజకవర్గంలో పరిధిలోగల మక్కువ మండలం ఏ వెంకంపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా సాగాయి. రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తండ్రి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు జన్ని ముత్యాలు జ్ఞాపకార్థంగా మక్కువ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు సంక్రాంతి పురస్కరించుకొని ఉత్తరాంధ్ర క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల వాలీబాల్ ఆటల పోటీలతో పాటు, గతంలో ఈ ప్రాంతంలో ఎన్నడు ఏర్పాటు చేయని విధంగా ఎడ్ల బండ్ల పోటీలను కూడా ఏర్పాటు చేశారు.

గతంలో జిల్లాలో ఏ ప్రాంతంలో ఏర్పాటు చేయని విధంగా సాలూరు నియోజకవర్గ పరిధిలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని కీర్తిశేషులు, మాజీ ఎమ్మెల్యే జన్ని ముత్యాలు జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన క్రీడా సంబరాలకు ఉత్తరాంధ్ర జిల్లాల నలుమూల నుండి అనేకమంది క్రీడాకారులు పాల్గొన్నారు. మంగళవారం నాడు ఏర్పాటుచేసిన ఎడ్ల బండల పందేలలో 18 జట్లు పాల్గొన్నాయి. ఎడ్ల బండ్ల పందాలను రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రారంభించారు. పందేలను ఆమె స్వయంగా దగ్గరుండి తిలకించి విజేతలకు ఆమె చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు స్వగ్రామైన ఏ వెంకంపేటలో సంక్రాంతిని పురస్కరించుకొని తమ ప్రియతమ నాయకురాలు గుమ్మడి సంధ్యారాణి తండ్రి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర క్రీడల పోటీలను మంత్రి గుమ్మడి సంధ్యారాణి తో పాటు బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన తదితర నాయకులు స్వయంగా పాల్గొన్నారు. ఎడ్లు బండ్ల లాగే పందేలలో 18 జట్లు పాల్గొనగా మక్కువ మండలానికి చెందిన కన్నంపేటకు చెందిన ఎడ్లు మొదట స్థాన సాధించగా , రెండో స్థానాన్ని ఇదే మండలం చెందిన పాపయ్యవలస గ్రామానికి చెందిన ఎడ్లు కైవసం చేసుకున్నాయి. మూడో స్థానంలో వీర ఘట్టానికి మండలానికి చెందిన కెల్ల గ్రామానికి ఎడ్లు నిలిచాయి. వీరికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా ముందు ప్రకటించిన విధంగా బహుమతులు అందజేశారు. అలాగే ఉత్తరాంధ్ర వాలీబాల్ టోర్నమెంట్లో విజేతలైన క్రీడాకారులు కూడా మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా బహుమతి అందజేశారు. ఎడ్ల బండ్ల పందాలకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది రైతులు, క్రీడాకారులు పాల్గొని క్రీడలను ఉత్సాహంగా తిలకించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సాలూరు నియోజకవర్గ పరిధిలో గల మక్కువ మండలం, ఏ వెంకంపేట గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ఏర్పాటు చేయడంతో పలువురు అభినందించారు. ఎడ్ల బండ్ల పోటీలను తిలకించేందుకు వేల మంది ప్రజలు హాజరై సమీపలో గల చెట్టును పుట్టలను ఎక్కి వినోద కార్యక్రమాన్ని ఆనందంగా తిలకించారు. హాజరైన క్రీడాకారులతో పాటు ప్రజలకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులను పలువురు అభినందించారు.

## క్రీడలకు సరిహద్దులు లేవు : ఎమ్మెల్యే విజయ్ చంద్ర







**పార్వతీపురం, జనవరి 13, మేజర్ న్యూస్ :** క్రీడలకు రాష్ట్రాలు ప్రాంతాలు అన్న సరిహద్దులు లేవని క్రీడా ప్రతిభ ప్రత్యేక గుర్తింపును ఇస్తుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు మండలంలోని పెదబోండపల్లిలో సియువి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ పెద్ద బొండపల్లి రాయగడ జట్ల మధ్యజరిగింది. నువ్వా నేనా అన్న తీరుగా జరిగిన ఈ పోటీలో పెద బొండపల్లి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ సియువి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత క్రీడాకారుడుని గుర్తించి ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించడం వారి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడమే అన్నారు. రానున్న రోజుల్లో ఈ టోర్నమెంట్ను మరింతగా ఘనంగా నిర్వహించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు రాయగడ క్రీడాకారులు ఎంతో అద్భుతంగా ఆడారని, వారిని మన క్రీడాకారులుగానే గుర్తిస్తున్నామని అందుకే క్రీడలు సరిహద్దులను తుడిచివేస్తాయని ఎమ్మెల్యే వివరించారు క్రీడాకారులను అభినందించారు బహుమతులు అందజేశారు.

## కొత్తూరులో వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎస్ ఐ షేక్ ఫక్రుద్దీన్

- అక్షయ ఫౌండేషన్ అధినేత ఏగిరెడ్డి తిరుపతినాయుడు
- సంక్రాంతి సందర్భంగా వాలీ బాల్, క్రికెట్, ముగ్గుల పోటీలు



**గరుగుబిల్లి, జనవరి13 (మేజర్ న్యూస్) :** క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ తమ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫక్రుద్దీన్ అన్నారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అక్షయ ఫౌండేషన్ అధినేత ఏగిరెడ్డి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను మంగళవారం స్థానిక ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్ ఐ షేక్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ యువతలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అక్షయ ఫౌండేషన్ అధినేత ఏగిరెడ్డి తిరుపతినాయుడు మాట్లాడుతూ వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని కోరారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వాలీబాల్ పోటీలతో పాటు క్రికెట్, ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్ యేగిరెడ్డి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తి పండగ శోభను తలపించింది

## విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన ఎమ్మెల్యే మాధవి





**పూసపాటిరేగ, జనవరి 13, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు పండగ శోభన తలపించే విధంగా పూర్తిగా నిలిచాయని, ఈ క్రీడలకు స్ఫూర్తిని నింపిన జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు అందించిన స్ఫూర్తి మరిచిపోలేనిదని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలు గత పది రోజులుగా పండగ వాతావరణం లో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించ గా ఈ పోటీలకు నియోజకవర్గ నలుమూలల నుంచి క్రీడల్లో పాల్గొనేందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు క్రీడలో శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసాన్ని స్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. క్రికెట్ పోటీలలో విన్నర్స్ గా చింతపల్లి జట్టు నిలువగా, రన్నర్స్‌గా నెల్లిమర్ల నగరానికి చెందిన జట్టు నిలిచింది. గెలుపొందిన ఈ జట్లకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతులమీదుగా జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజుల సమక్షంలో మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి క్రీడలను సమర్థవంతంగా నిర్వహించిన కోట్ల రఘును ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో క్రికెట్ లో విజయం సాధించిన చింతపల్లి క్రికెట్ జట్టు మాజీ మండల్ ఉపాధ్యక్షుడు మైలుపల్లి సింహాచలం సమక్షంలో కందివలస నుంచి చింతపల్లి వరకు ర్యాలీగా వెళ్లి విజయం సాధించిన క్రీడాకారులకు చింతపల్లి పంచాయతీకి చెందిన గ్రామ పెద్దలు, యువకులు క్రీడాకారులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పంచాయతీలో మెమొంటోతో క్రీడాకారులను ఊరేగించారు. దీనితో జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలకు ముగింపు పలికినట్లు అయింది.

## అనుమతులు లేకుండా చెట్లను తొలగించారంటూ పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు



**పూసపాటిరేగ, జనవరి 13, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి పంచాయతీ పరిధిలో ఎస్సీ, బీసీ వశత గృహాల సముదాయాల్లో ఉన్న చెట్లను ఎటువంటి ఫారెస్ట్ అనుమతులు లేకుండా పద్ధతికి విరుద్ధంగా తొలగించారు అంటూ పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావుపై జనసేన నాయకుడు దల్లి గౌతమ్ రెడ్డి తాసిల్దార్ రమణకు మంగళ వారం ఫిర్యాదు చేశారు. ఇటీవల కొన్ని రోజుల కిందట తాసిల్దార్ వద్ద నుంచి అనుమతులు తీసుకున్నానంటూ తప్పుడు పత్రాలతో బీసీ, ఎస్సీ వసతి గృహాల సముదాయాల్లో ఉన్న విలువైన టేకు చెట్లతో పాటు, నేరేడు, నీలగిరి చెట్లను తొలగించి ఇతర గ్రామస్తులకు అమ్మివేసినట్లు తాసిల్దార్ ఇచ్చిన ఫిర్యాదులో గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు. వసతిగృహాలు గత కొన్నేళ్ల నుంచి విద్యార్థులు లేనప్పటికీ ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ఆధీనంలో ఉండగా, ఆయా శాఖల అండర్‌లో ఉన్న అధికారులను సంప్రదించడం కానీ, అదేవిధంగా ఫారెస్ట్ అనుమతులు లేకుండా ఏ విధంగా పంచాయతీ కార్యదర్శి చెట్లను తొలగించి ఆ సొమ్మును మిస్లెట్ చేయడం ఎంతవరకు సమంజసం అని తాసిల్దార్ రమ్మను గౌతమ్ రెడ్డి ప్రశ్నించారు. తాసిల్దారు నుంచి అనుమతి పత్రాలు తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు చెబుతున్నప్పటికీ ఆ పత్రాల్లో ఫారెస్ట్ అధికారుల క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకొని నిర్వహించాలని రెవెన్యూ పత్రాల్లో ఉన్నప్పటికీ ఎటువంటి వేలం వేయకుండా వేరే గ్రామంకు నరికిన చెట్లను బొలెరో వ్యాన్‌లో తరలిస్తుండగా, గ్రామస్తులతో కలిసి అడ్డుకోవడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా చెట్లు తొలగింపుకు కారుకుడైన పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడంతో, విచారించి శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని తాసిల్దార్ గౌతం రెడ్డికి హామీ ఇచ్చారు. ఇది ఎలా ఉండగా చెట్లు నిబంధనలకు విరుద్ధంగా తొలగించడం పై గౌతమ్ రెడ్డి ఇప్పటికే కలెక్టరేట్లో ఫిర్యాదు చేయగా, ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి కూడా ఫిర్యాదు చేశారు.

## సంక్రాంతి సంబరాలు అదరహో..



**భోగాపురం, జనవరి 14: మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలని, సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది పేరని ప్రధానోపాధ్యాయులు టి.చక్రవర్తి పేర్కొన్నారు. భోగాపురం మండలం ఉప్పాడపేట ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులచే గాలిపటాలు ఎగుర వేయించి, భోగి మంటల సందడి కనపరిచారు. హరిదాసు ఊరేగింపు, పలు సంగీత, సాంస్కృతిక కళా రూపాలను ఆవిష్కృతం చేశారు. కేవలం విద్య ఒక్కటే ప్రాధాన్యమిస్తూ కుటుంబానికి దూరంగా ఉన్న ఈ రోజుల్లో ఇలాంటి పండగలైనా అందరిని ఒక్కటిగా చెయ్యడం ప్రతి ఇంట్లో సందడి కనపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.వి. లక్ష్మి, పి.పాపమ్మ, సీ.హెచ్.కన్యశ్రీ, బి.రవిశంకర్, వి.కృష్ణ, జి.వి.రమణ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగు నీరు, పారిశుధ్యంపై సిబ్బందితో సమీక్ష సమావేశం

### – మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, జనవరి 13: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పురపాలక సంఘ చైర్పర్సన్ ఆర్.శరత్ బాబు అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, పైప్ లైన్ ఫిట్టర్ లతో రానున్న పండుగల దృష్ట్యా తీసుకోవలసిన చర్యలపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, పైప్ లైన్లను తనిఖీచేయాలని, క్లోరినేషన్ లెవెల్ లను సక్రమంగా మైంటైన్ చేయాలని, ఫీల్డ్ స్టాఫ్ అందరు అందుబాటులో ఉండి నీటి సరఫరా అంతరాయం కలుగుకుండా చూడాలని ఆదేశించారు. శానిటేషన్ విభాగానికి సంబంధించి అవుట్ డోర్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రతిరోజు రాత్రి 9.00 గంటల తర్వాత శానిటరీ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో నైట్ శానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు. పండుగ దృష్ట్యా ఎక్కువ చెత్త ఉత్పత్తి అవుతుంది కనుక సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని ఆదేశించారు.

## పొరపాటు తప్పిదం వలనే భవనం తొలగింపు

### – అధికారులను కలిసి వివరణ ఇచ్చిన భూ యజమానులు



**పూసపాటిరేగ, జనవరి 13, మేజర్ న్యూస్ :** మండలంలోని కోనాడ ప్రభుత్వ సామాజిక భవనం శనివారం అర్ధరాత్రి కూలగొట్టడంతో వివాదాస్పదంగా మారింది. దీంతో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఇటు పంచాయితీ అధికారులతో పాటు రెవిన్యూ అధికారి సిబ్బంది కూడా ఫిర్యాదు చేయడంతో ఇరు సాకల కు చెందిన అధికారులు విచారణ చేపట్టారు. దీనితో ఆ భవంతిని ఆనుకొని ఉన్న భూ యజమానులు అయిన చింతలపాటి వెంకట సత్యనారాయణ రాజు, శ్రీనివాసరావులు తాసిల్దార్ రమణతోపాటు మండల పరిషత్ అధికారి సిబ్బందిని మంగళవారం సంప్రదించారు. ఈ భవనం తమ స్థలంలోనే ఉన్నందున ఆ భవనం శిథిలావస్థ కూడా చేరడంతో ముళ్ళపదలను తొలగించడం జరిగిందని, ప్రైవేట్ భవనం అనుకొని పొరపాటున ఈ భవనం కూడా తన జిరాయితి భూమిలో ఉన్నందున తొలగించడం జరిగినట్లు అధికారులకు వెంకట సత్యనారాయణ రాజు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఏది ఏమైనా ప్రభుత్వ నిధులతో నిర్మించిన సామాజిక భవనం అని మీకు తెలియదా అని అధికారులు ప్రశ్నించగా, స్పష్టంగా అది ప్రభుత్వ భావన అని తెలియకే పొరపాటున శిథిలావస్థలో ఉన్న ఆ భవనాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు సత్యనారాయణ రాజు అధికారుల వద్ద తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ భవనం కూల్చివేత పై విచారణ జరుగుతోందని జడ్పీ పరిధిలో ఉన్న ఈ వివాదం తర్వాత దీనిపై ఏం నిర్ణయం తీసుకోవాలని అన్నది చెబుతామని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్

### – సబ్ ట్రెజరీ అధికారి పద్మనాభం



**బొబ్బిలి, జనవరి 13: మేజర్ న్యూస్ :** ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే యంవోయు కుదుర్చుకున్నారు. అలాగే శాలరీ ప్యాకేజ్ లో గల ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా ఈ ప్యాకేజీ వర్తిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ 10 లక్షల నుండి 50 లక్షలు, యాక్సిడెంట్ కవర్ కోటి రూపాయలు, పర్మినెంట్ డిజిబిలిటీ కోటి రూపాయలు, గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ 10 లక్షలు. కావున ప్రతి ఒక్కరూ మీకు దగ్గరలో ఉన్నటువంటి ఎస్బిఐని సంప్రదించి శాలరీ ప్యాకేజ్ ద్వారా ఇన్సూరెన్స్ పొందగలరని సబ్ ట్రెజరీ అధికారి పద్మనాభం తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**బొబ్బిలి, జనవరి 13: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజక వర్గ గౌరవ శాసన సభ్యులు బేబినాయన ఆదేశములతో మంగళవారం సాయంత్రం బొబ్బిలి పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాంబర్కి శరత్ బాబు చేతుల మీదుగా బొబ్బిలి పురపాలక సంఘంలో పనిచేయుచున్న శాశ్వత పారిశుధ్య కార్మికులకు, అటెండర్లకు నాల్గవ తరగతి ఉద్యోగులకు ఏకరూప దుస్తులు (యూనిఫారం), తువ్వాళ్ళు, సబ్బులు, కొబ్బరి నూనెలు మరియు చెప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎల్ రామలక్ష్మి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి కిరణ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్లు ఏఎస్ కోటేశ్వర రావు, వివిఎస్ ఎన్ఈ గుప్తా, శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీ పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ కార్యాలయ మౌలిక వసతులపై చర్చ



**పూసపాటిరేగ, జనవరి 13, మేజర్ న్యూస్ :** మార్కెట్ కమిటీ కార్యాలయ వసతుల మెరుగుపరిచేందుకు పాలకవర్గం తీర్మానించింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం కమిటీ చైర్మన్ గేదెల గాయత్రి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కరోతు బంగారు రాజు సమావేశానికి హాజరై వసతులపై చర్చించారు. మార్కెట్ కమిటీకి పుష్కలంగా నిధులు ఉన్నందున మార్కెట్ కమిటీ కార్యాలయంలో సమావేశ మందిరంతో పాటు ప్రత్యేక మరుగుదొడ్లు కూడా లేనందున వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న స్థలాన్ని సర్వే చేయించి పక్కా ప్రహరీ గోడను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ విషయమై కలెక్టర్‌తో పాటు ఆర్డీవో దృష్టి కూడా తీసుకువెళ్లి పక్క సర్వే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సభ్యులు ఎమ్మెల్యే మాధవి బంగార్రాజు దృష్టికి తీసుకువెళ్లడంతో దీనిపై ఉన్నతాధికారులను కలిసి చర్యలకు తమ వంతు కృషి చేయునట్లు ఈ సందర్భంగా సభ్యులకు వివరించారు. అంతకుముందు మార్కెట్ కమిటీ జమ ఖర్చులపై కమిటీ కార్యదర్శి సతీష్ చదివి వినిపించుగా అనంతరం మార్కెట్ కమిటీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

# బాధితులకు జనసేన ఆర్థిక సాయం

**పూసపాటిరేగ, జనవరి 13, మేజర్ న్యూస్ :** మండలంలోని నడిపిల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన జనసేన పార్టీకి చెందిన జగదీష్ బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే లోకో నాగ మాధవి పరామర్శించి పార్టీ తరపున ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. పులపా జగదీష్ ఒక క్రియాశీల జనసైనికుడు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో అనుకోకుండా మన మధ్య నుంచి దూర మా వాడు కలిసివేసిందని ఎమ్మెల్యే అన్నారు.. వారి మరణం కుటుంబం, స్నేహితులు, సర్వసామాన్య ప్రజలకు ఒక లోతైన బాధను కలిగించింది అని అన్నారు.

వారి కుటుంబ సభ్యులను ఈ విషాద సమయంలో ఒంటరిగా ఉండిపోకుండా, వారిని సానుభూతితో కరుణతో ఆదరించడానికి ఎమ్మెల్యే శాసనసభ్యురాలు లోకం నాగమాధవి వారి నివాసంలో విచ్చేసి, హృదయపూర్వకంగా కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. ఈ దుఃఖ సమయంలో, మండల జనసేనా నాయకులు కలసి, లోకం నాగమాధవి



చేతుల మీదుగా మొత్తంగా 80,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా ఏవైనా అవసరాలు ఏర్పడితే, కుటుంబా నికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు జలపారి శివ, జమరాజు, పతివాడ శ్రీనివాసరావు, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# కనుమ పండుగ "అన్నదాతల పండుగ"

## జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ఎల్ఎన్ శర్మ వెల్లడి

## ఈనెల 16వ తేదీన కనుమ పండుగ : వివిఎస్ఎల్ఎన్ శర్మ

## కనుమ పండుగ రోజు పశువులకు ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, జనవరి 13, మేజర్ న్యూస్ :** కనుమ పండుగ అన్నదాతలకు ముఖ్య మైన పండుగ... సంవత్సరమంతా పడిన శ్రమకు ఫలితమైన ధాన్య రాశులు నట్టిశీట నిలిచే నిలిచే రోజు...పాడిన ప్రసాదించిన గోమాతను పంటకు సాయంగా నిలిచిన ఎద్దులను ఈరోజున రైతులు పూజిస్తారు. కనుమ పండుగ రోజు పశువులను శుభ్రంగా కడిగి ముఖానికి పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టి పూలమాలలు వేసి ప్రత్యేక అలంకరణ చేసిన అనంతరం పూజించడం జరుగుతుందని వేమకోటి జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ,వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద, సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత మరియు ఆరామ ద్రావిడ సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహాశర్మ వెల్లడించారు. సంక్రాంతి పండుగలో భాగంగా కనుమ విశిష్టత గురించి జ్యోతిష్య ప్రవీణ బ్రహ్మశ్రీ వేమకోటి సుబ్బ లక్ష్మీనరసింహాశర్మ వివరించారు. కనుమ పండుగ రోజున ఆవులు మరియు ఎద్దులకు శుభ్రంగా అలంకరించిన అనంతరం మినప గాయాలు గుమ్మడికాయ తో తయారుచేసిన అప్పాలను తినిపిస్తారు. శ్రమైక జీవనములో తనతో పాటు వ్యవసాయ క్షేత్రంలో కష్టపడుతున్న ఈనోరులేని జీవాలకు అన్నదాతలు ఇచ్చే గౌరవానికి ప్రతీకగా కనుమ పండుగను భావిస్తారన్నారు. అదేవిధంగా పశు పక్ష్యా దులకు మనిషి జీవితంలో ఎంత ప్రాముఖ్యత ఉందో వివరించే పండుగగా ఈరోజును పరిగనిస్తారన్నారు. పక్షులు కూడా రైతన్న నేస్తాలే అందుకే వాటి ఆహారం కోసం ఇంటి పరిసరాలలో ధాన్యపు కంకులను వేలాడదీస్తారని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహాశర్మ తెలిపారు.

# "సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ హిట్ అయిన కూటమి ప్రభుత్వం"



**బాడంగి, జనవరి 13 (మేజర్ న్యూస్) :** ఎన్నికల హామీలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పులు తీసుకొచ్చేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఆంధ్రప్రదేశ్ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, కోడూరు గ్రామానికి చెందిన కొల్లి అప్పలనాయుడు అన్నారు మంగళవారం ఓ సందర్భంగా ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన డబుల్ ఇంజన్ సర్కార్ కేవలం తక్కువ కాలంలోనే ప్రజాభిమానం పొందిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా సూపర్ హిట్ అయ్యాయని, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, రైతులు, పేద కుటుంబాలకు ఈ పథకాలు జీవనాధారంగా మారాయని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సుమారుగా రూ. 10,090 కోట్ల సాయం, స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 3.25 కోట్ల ప్రయాణాలు జరిగాయని, దీనికి సుమారుగా రూ. 1,144 కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఎక్కడైనా పెన్షన్ పొందే వెసులుబాటు కల్పించడం ప్రభుత్వ మానవీయ పాలనకు నిదర్శనమని కొల్లి అప్పలనాయుడు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విమలా రాణి



**బొబ్బిలి, జనవరి 13 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల ముద్దానవీధి 1, 2 నాయుడు విధి 1 అంగన్వాడీ సెంటర్లు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. విమల రాణి ఆకస్మికంగా మధ్యహ్నం తనిఖీ చేసిరి. ప్రెస్కూల్ పిల్లలు హాజరు స్టాక్స్ పరిశీలించిరి. సంతృప్తి వ్యక్తం చేసిరి. పిఎంఎంవివై రిజిస్ట్రేషన్స్. అంబా ఐడి వుంది శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట సెక్టార్ సూపర్ వైజర్ రమా కుమారి పాల్గొన్నారు. అనంతరం బాలసదనం కేంద్రాన్ని తనిఖీ చేసారు.

# సమాజాభివృద్ధిలో యువతే కీలకం

## - కారుణ్య ఫౌండేషన్ ఫౌండర్ జెసి రాజు



**బొబ్బిలి, జనవరి 13, మేజర్ న్యూస్ :** సమాజాభి వృద్ధిలో యువతే కీలకం అని రోటరీ జిల్లా అధ్యక్షులు కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. మంగళవారం రాత్రి ఎం.బూర్జవలస గ్రామంలో డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన దినోత్సవంలో ప్రత్యేక అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎం.బూర్జవలస గ్రామ యువత చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. యువత కృషితో గ్రామంలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామ గ్రంధాలయానికి కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు 22 వేల రూపాయల విలువగల పోటీ పరీక్షల పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ,పెద్దలు సర్పంచ్ ఈశ్వర రావు, రాష్ట్ర గ్రంథలయ పరిషద్ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి, యూత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ రావు సభ్యులు చంద్రి నాయుడు, రమేష్, గణేష్, రామ్మూర్తి, జిహెచ్‌జి శర్మ ప్రజలు జెసి రాజును ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వి.చిన్నయ్యపేట పరిధిలో గల గ్రామాల్లో అపారిశుద్ధ్యం



**తెర్లాం జనవరి 13 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వి. చిన్నయ్య పేట పంచాయితీ మధుర గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా స్పెషల్ శానిటేషన్ విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ప్రతి నిధి చప్ప ఈశ్వర రావు పంచాయితీ సెక్రటరీ పరపతి రామారావు అధ్వర్యంలో అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ లైమ్ పౌడర్ మిశ్రమం చేసి స్ప్రేర్ చేశారు. కాలువల్లో పారిశుధ్య నివారణ చేసి ప్రజలకు ఆరోగ్య భద్రత పై అవగాహన కల్పించారు. ఊడ్చిన చెత్తను కాలువల్లో వేయకుండా డస్ట్ బిన్‌లో వేసి పారిశుధ్య నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు.

# మార్కెట్ కమిటీ గోదాం స్థలంపై చర్యలు తీసుకోవాలి

## - మార్కెట్ కమిటీ డిఈని ఆదేశించిన బంగారు రాజు



పూసపాటిరేగ, జనవరి 13, మేజర్ న్యూస్: మార్కెట్ కమిటీ ఆధీనంలో ఉన్న డెంకాడ మండలం మొద వలస గోదాం 21 ఎకరాల స్థలం ఆ క్రమములకు గురవుతుందని ఆ సమస్యపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ డిఈని మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ బందర్ రాజు ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకు వర్గ సమావేశం పూసపాటిరేగ కమిటీ కార్యాలయంలో మంగళవారం జరిగింది.

సమావేశం అనంతరం డి ఈ శివకుమార్ బంగార్రాజును కలిశారు. ఈ సందర్భంగా బంగార్రాజు గోదాం కు సంబంధించిన స్థలం 21 ఎకరాలు ఉండగా చాలా వరకు ఆక్రములకు గురవుతుందని, దానిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విలువైన ఈ స్థలాన్ని మంత్రి అచ్చునాడు దృష్టికి తీసుకువెళ్లి కలెక్టర్ ద్వారా అస్సైన్ చేయించడం జరిగిందని, అయినప్పటికీ నాలుగు ఎకరాలు కొందరు కబ్జా చేశారని ఆ స్థలానికి రీసర్వే చేయించి, మార్కెట్ కమిటీ పరిధిలోకి చిందే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులతో కలిసి డీఈకి బంగారు రాజు వివరించారు.

## ప్రతీ ఇంటా సంక్రాంతి పండుగ సంతోషాన్ని నింపాలి

**ఎంపీపీ రామారావు, అక్కేన మధు, అంబటి రాంబాబులు**

**కుటుంబ సభ్యులు ఆత్మీయులతో ఆనందంగా నిర్వహించుకోవాలి**

**ఎంపీపీ ఉరిటి రామారావు,ఏ మధు, అంబటి రాంబాబులు**



**గరుగుబిల్లి, జనవరి13, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా సంతోషాన్ని నిశీపాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు)లు ఆకాంక్షించారు. ఈసందర్భంగా మంగళవారం స్థానిక విలేకరులతో ఎంపీపీ రామారావు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతీ కుటుంబానికి ఆయురారోగ్యాలు,శుభాలు, ప్రతి ఇంటకాంతులు వెదజల్లాలని పేర్కొ న్నారు.సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారని ఈపుణ్యదినాన్నే సంక్రాం తి పండుగను తెలుగువారు నిర్వ హించుకుంటారని పేర్కొన్నారు. అన్నదాతలు పండించే పంటలు చేతి కొచ్చే సమయంలో, ఆనందోత్సవాల నడుమ మూడు రోజులు భోగి సంక్రాంతి, కనుమ పండుగను ఘనంగా నిర్వహించుకునే ఈ పండగ ప్రజలందరికీ మధుర స్మృతులను మిగల్చాలని కోరా రు.మండల ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు సందర్భంగా ఎంపీపీ రామారావుతో పాటు, అక్కేన మధుసూధనరావు, అంబటి రాంబాబులు శుభాకాంక్షలు తెలిపారు.

## అదనపు చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సమయంలో ప్రయా ణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు బస్సు యాజ మాన్యాలు అద నంగా చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొండ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి.వేణుగోపాలరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస రావులు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు బస్సు చార్జీలను వసూలు చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రవాణాశాఖాధి కారి ఆదేశాల ప్రకారం ఆర్టీసీ బస్సుల తరహాలో 50 శాతం వరకు అదనంగా వసూలు చేయ వచ్చని, అంతకుమించి వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. బస్సులపైన లగేజీలు వేయరాదని స్పష్టం చేశారు.

## స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో సంక్రాంతి సంబరాలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో సంక్రాంతి సంబరాల కార్యక్ర మంలో భాగంగా సాంప్రదాయ వస్త్రాలు ధరించి మంగళవారం భోగి పండుగను మెడికల్ సూప రింటెండెంట్ డా.కె.చిరంజీవి, ఆర్ఎంఓ డా.రవి కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలలో ఉన్న మహిళ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, సీనియర్ స్త్రీల వైద్య నిపుణులు డా. ఆర్ భారతి, డా. బి. వాగ్దేవి, వీరితో పాటు వైద్యులు, అన్ని విభాగాలలో ఉన్న సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో "తోటపల్లి" గ్రామ పంచాయతీ

**- సర్పంచ్ ఆవాల సింహాచలమ్మ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు - ప్రజా సహకారంతో పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ అభివృద్ధి**

**- పంచాయతీ సర్పంచ్‌గా ప్రజా భిమానం చూరగొన్న సింహాచలమమ్మ - బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ,ఆవాల కన్నయ్యలు**












**గరుగుబిల్లి, జనవరి 9, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు...తనకు ఎన్ని పనులు ఉన్నా వాటిని పక్కన పెట్టి గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజా సహకారముతో పలు కార్యక్రమాలు విజయవంతం చేయడం లో తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు.

మండల పరిధిలోని తోటపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ. గ్రామాభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజాభిమాన శీమును చూర గొన్నారనడంలో అతి శయోక్తి లేదు.గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అవాల సింహాచలమమ్మను ప్రజలు ఎన్నుకున్న అనంతరము ముందుగా గ్రామంలోని సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి తన వంతు కృషి చేశారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు.గ్రామ పంచా యతీ పరిధిలో అవసరమైన చోట కల్వర్టులు నిర్మాణం, సిమెంట్ రహ దారులు నిర్మాణం చేపట్టడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ఎప్పటి కప్పుడు పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రాధా న్యత ఇచ్చారు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాలసింహాచల మమ్మ. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామ పంచాయితీ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు.పంచాయతీలో అవసరమైన చోట స్లాబ్ కల్వర్టులు నిర్మాణం చేప ట్టడంతో పాటు సిమెంట్ రహదారులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి తన ధ్యేయమని సర్పంచ్ ఆవల సింహాచలమమ్మ, పార్వతిపురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ, ఆవాల కన్నయ్యలు తెలిపారు.అదే విధంగా గ్రామపంచాయతీల పరిధిలో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామం ముస్తాబు కార్యక్రమమును నిర్వహించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు తోటపల్లిలో కార్యక్రమంపై సర్పంచ్ సింహాచలమమ్మ, ఆవాల రామకృష్ణ, ఆవాల కన్నయ్యల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తోటపల్లి పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ముస్తాబు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భోజనం చేసే ముందు చేతులు కడుక్కునేందుకు అవసరమైన సామాగ్రిని సర్పంచ్ సింహా చలమమ్మ అందజేశారు. "ముస్తాబు"కార్యక్రమమును తోటపల్లి పంచాయతీ లో విజయవంతం చేసేందుకు కృషి చేసిన సర్పంచ్ సింహాచలమమ్మను మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అభినందించారు.

# సంక్రాంతి పండుగ ప్రతి ఇంట కొత్త వెలుగులు నింపాలి

**- జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు సంక్రాంతి శుభాకాంక్షలు - సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వైకాపా కన్వీనర్ అచ్యుతరావు**

**- ప్రతి ఒక్కరూ సంతోషంగా నిర్వహించుకోవాలని ఆకాంక్ష**



**గరుగుబిల్లి, జనవరి 13, మేజర్ న్యూస్ :** భోగి మంటలతో సంక్రాంతి పండుగ శోభ ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో ప్రజలకు ఉమ్మడి విజయనగరం జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయు డుతో పాటు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావులు సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేశారు.సంక్రాంతి పల్లెల పండుగ రైతుల పండుగ మన అక్క చెల్లెమ్మల పండుగ మొత్తంగా మన సంస్కృతిని సంప్రదాయాలను చాటి చెప్పే అచ్చతెలుగు పండుగ అని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడుతో పాటు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావులు అభివర్ణించారు. భోగి సంక్రాంతి కనుమ పండుగలను ప్రతి కుటుంబము సంతోషంగా నిర్వ హించుకోవాలని ఆకాంక్షించారు. సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగ అని గ్రామానికి నూతన శోభను తెచ్చే పర్వదినం అని మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభింబించే రోజు అని పేర్కొన్నారు.

మన పాడి పంటల పండుగ ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లి తమ కుటుంబ సాంస్కృతిక మూలాలకు విలువ ఇచ్చే పెద్ద పండుగని తెలిపారు.భోగి మంటలు రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళ, రైతుల లోగిళ్ళలో ధాన్యము రాశులు పిండి వంటలు గుమగుమలు బంధుమిత్రుల సందడితో కొనవిందు చేసే మన అందరి పండుగ సంక్రాంతి అని జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, వైకాపా కన్వీనర్ అచ్యుతరావులు తెలిపారు.

# రన్నింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించిన రజనికి ఘన సన్మానం

**గరుగుబిల్లి,జనవరి 13, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన వడ్డిపల్లి రజని పరుగు పందెంలో సౌత్ జోన్ నేషనల్ రిలే 200 మీటర్స్ లో బ్రాంజ్ మెడల్, సౌత్ జోన్ స్టేట్ 400 మీటర్స్‌లో సిల్వర్ మెడల్ సాధించడంతో మంగళవారం మండల కేంద్రంలో మండల భారతీ య జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు. ఈమేరకు మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్‌తో పాటు బిజెపి నాయకులు తుమ్మగుంట శంకర్రావు, కలిశెట్టి నరసింగరావు, ఉద్దవోలు సత్యనారాయణ తదితరులు వడిపల్లి రజనికి పుష్పగుచ్చాలు అందజేసిన అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

అథ్లెటిక్స్ కోచ్ గంట కృష్ణకుమారి ఆధ్వర్యంలో పోటీల్లో పాల్గొన్న వడిపల్లి రజని రన్నింగ్ కాంపిటేషన్ సౌత్ జోన్ నేషనల్స్ రిలే 200 మీటర్స్‌లో బ్రాంజ్ మెడల్, సౌత్ జోన్ స్టేట్ 400 మీటర్స్‌లో సిల్వర్ మెడల్ సాధిం చశీడం జరిగింది.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ మాట్లాడుతూ వడిపల్లి రజని సాధిం చిన విజయాలను ప్రోత్సహిస్తూ మరిన్ని పతకాలు సాధించాలని కోరారు.ఈకార్యక్రమంలో రజని తల్లిదండ్రులు వడిపల్లి శ్రీనివాస రావు, భారతి, సీమల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 27, 28, 29 తేదీలలో కమ్మ శిగడాం మహాలక్ష్మి తల్లి జాతర

**రణస్థలం, జనవరి 13, మేజర్‌న్యూస్:** జనవరి 27, 28, 29 తేదీల్లో నిర్వహించే కమ్మ సిగడాం శ్రీమహాలక్ష్మి తల్లి జాతరకు సంబంధించిన పోస్టర్ను ఆలయకమిటీ ప్రధాన కార్యదర్శి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, 25 ఉదయం 10:35 గంటలకు పెళ్ళిరాట వేయటం జరుగుతుందన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వ్యాపారులు ముందస్తుగా వచ్చి స్థలాలు బాగు చేసు కోవాలని సూచించారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, ఒడిశా నుంచి యాత్రికులు తరలివస్తారని, ఆలయ కమిటీ జాతరకు పూర్తి ఏర్పాట్లు చేసిందని, పోలీసుశాఖ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు వెలిచేటి



రామకృష్ణ, వెలిచేటి తేజ, కోశాధికారి వెలిచేటి రాజశేఖర్, కార్యదర్శి మన్నె లక్ష్మీప్రసాద్, వెలిచేటి సురేష్ కుమార్, వెలిచేటి రాయుడు, మన్నె కృష్ణానందం, తాతీయులు, గోపిన కృష్ణారావు, నడుకుదిటి గిరి, చినబాబు, వెలిచేటి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగుతున్న ఏపీఎల్ క్రికెట్ పోటీలు



**ఆమదాలవలస, జనవరి 13, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏపీఎల్ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ఈ పోటీలను ఈ ఏడాది కూడా నిర్వహించడంతో క్రికెట్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. క్రికెట్ పోటీల్లో ఆడేందుకు నియోజకవర్గం నుంచి సుమారు 40 టీమ్స్ ముందుకు రావడంతో ప్రతిరోజు ఆరు మ్యాచ్లో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన యువతకు బహుమతులు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, సనపల మోహన సురేష్ తెలిపారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సంక్రాంతి పండుగ వేళలో యువత సందడిగా గడిపేందుకు చక్కని అవకాశం కల్పించినందుకు పట్టణ యువత సంబరపడుతున్నారు.

## ప్రజా నాయకుడు మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ



**ఆమదాలవలస, జనవరి 13, మేజర్‌న్యూస్:** ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ మృతి బాధాకరమని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీకాకుళం పట్టణంలోని వారి స్వగృహంలో గుండ అప్పల సూర్యనారాయణ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ అప్పల సూర్యనారాయణ ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా, మంత్రిగా ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఆయన సేవలు జిల్లా రాజకీయ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి మరణం రాజకీయ రంగానికి, ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు తీరని లోటని అన్నారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జనం మెచ్చిన నాయకుడు గుండ అప్పల సూర్యనారాయణ

**ఆమదాలవలస, జనవరి 13, మేజర్‌న్యూస్:** ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న, జనం మెచ్చిన నాయకుడు మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ నిలుస్తారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ సోమవారం సాయంత్రం ప్రమాదవశాత్తు మృతి చెందడం పట్ల మాజీ స్పీకర్, ఆముదాలవలస మాజీ ఎమ్మెల్యే తమ్మినేని సీతారాం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద వార్త తెలియగానే మంగళవారం ఉదయం గుండ అప్పల సూర్యనారాయణ నివాసానికి చేరుకొని అప్పల సూర్యనారాయణ పార్థివదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గుండ అప్పలసూర్యనారాయణతో తనకు ఉన్న సుదీర్ఘ రాజకీయ, వ్యక్తిగత



అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయనతో గడిపిన అనుభవాలు, సాన్నిహిత్యం ఎప్పటికీ మరువలేనివి. ఒక నిజాయితీగల ప్రజాప్రతినిధిని రాష్ట్రం కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీకాకుళం నుంచి గుండ అప్పల సూర్యనారాయణ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించగా ఆముదాలవలస నుంచి తాను ఎమ్మెల్యేగా కొనసాగామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రులుగా పనిచేసి, జిల్లా అభివృద్ధికి కృషి చేశామని గుర్తుకు తెచ్చుకున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రం శ్రీకాకుళం అభివృద్ధిలో ఎమ్మెల్యేగా గుండ అప్పల సూర్యనారాయణ పాత్ర మరువలేనిదన్నారు. తమ కుటుంబాల మధ్య నాలుగు దశాబ్దాలకు పైగా సన్నిహిత అనుబంధం ఉండేదన్నారు. తన చిరకాల స్నేహితుడి వియోగం తనను తీవ్రంగా కలచివేసిందని భావోద్వేగంతో చెప్పారు. ఈ సందర్భంగా గుండ అప్పల సూర్యనారాయణ సతీమణి గుండ లక్ష్మీదేవిని ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో తమ్మినేని చిరంజీవి నాగ్ పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండంను ఆవిష్కరించిన విజయనగరం ఎంపీ కలిశెట్టి



**రణస్థలం, జనవరి 13, మేజర్‌న్యూస్:** రణస్థలం మండల కేంద్రం జడ్పి హై స్కూల్ మైదానంలో విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక గత 19 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా నడుస్తుందని ఈ పత్రిక అధినేత నూకారపు సూర్య ప్రకాష్ ను అభినందించారు. అలాగే ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారిదిలగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు దృష్టికి తీసుకు వెళ్తున్నటువంటి విలేకరులు ఎంతైనా సమాజానికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోస్తా ప్రీమియర్ లీగల్ ఆటల పోటీలు

- గ్రామీణ యువతకు క్రీడ స్ఫూర్తి కల్పించటమే మా ఉద్దేశం -

సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు




**రణస్థలం, జనవరి 13, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కోస్టా ప్రీమియర్ లీగ్ ఆటల పోటీలను మంగళవారం టిడిపి సీనియర్ నేత పిషిని జగన్నాథం నాయుడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పండగ దినాలలో వ్యర్థమైనటువంటి వైపు వెళ్లకుండా క్రీడలను ఏర్పాటు చేశామని ఈ క్రీడల వల్ల యువత దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తేవడానికి కృషి చేయాలని కోరారు. పరిసర గ్రామాల నుంచి కూడా యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు మనలో ఐక్యత పెరుగుతాయని, అందుకే ప్రతి సంవత్సరం ఈ పోటీలు పెడుతున్నాం ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిషిని అసిరి నాయుడు, ఎక్స్ ఎంపిటిసి పైడి అప్పడుదొర, యువ నాయకులు పిసిని హరికృష్ణ తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## తమ్మయ్య పేటలో సంక్రాంతి సంబరాలు...



**నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తమ్మయ్యపేటవీధిలో సంక్రాంతి సంబరాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన ఉప్పు గాయత్రికు, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన బహుమతి అందజేశారు. పోటీలలో ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. సంక్రాంతి విశిష్టతను తెలియజేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టిబాబు, ఉప సర్పంచ్ కృష్ణ బాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, టిడిపి నాయకులు, ఈవో ద్రాక్షాయని పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన కూటమి నాయకులు



**అచ్యుతాపురం, జనవరి 13, మేజర్‌న్యూస్:** పభుత్వం– ప్రజలకు మధ్య వారధి పత్రికలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయ డంలో వాటి పాత్ర కీలకమని అచ్యుతాపురం మండల కుటమి నాయ కులు అన్నారు. మంగళవారం అచ్చుతాపురం లో సంక్రాంతి సంబరాల్లో ఉన్న కోటమ నాయకులు చే సూర్య తెలుగు దిన పత్రిక 2026 క్యాలెండర్ ను కుటమి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండ చాలా బాగుంది అన్ని హంగులతో క్యాలెండర్ను రూపొందించిన సూర్య యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రగడ రాజు ఎలమంచిలి నియోజకవర్గం యువ నాయకులు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూని శెట్టి రమణ చోడపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి రమణ లాలం కోడూరు సర్పంచ్ రమేష్ జనసేన పార్టీ నాయకులు పవన్ విజయ్, పూర్రీ గోపి నాయుడు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గన్నపేటలో మహిళలకు చీరల పంపిణీ



**అచ్యుతాపురం, జనవరి 13, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా జగ్గన్నపేట గ్రామంలో రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా కార్యదర్శి, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం బాషా ఆధ్వర్యంలో మంగళవారం చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాలాజీ హాజరై వారు చేతులమీదుగా చీరల పంపిణీ చేశారు. తెలుగువారి అతి పెద్ద పండుగైన సంక్రాంతి ప్రతి ఇంట్లో ఆనందం నింపాలనే ఉద్దేశంతో, ముఖ్యంగా మహిళలకు గౌరవం కల్పించే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని ఇబ్రహీం బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డెడ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర ప్రసాద్, ఓబిసి మోర్చా కార్యదర్శి వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్మలమ్మ జన్మదిన వేడుకలు...



**డుంబ్రిగుడ, జనవరి 13, మేజర్‌న్యూస్:** వైసిపి మండల నాయకురాలు కమ్మిడి, నిర్మల 38వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులకు తినిపించారు. అనంతరం నిర్మలమ్మ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అందరి మన్ననలు పొంది భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలని మండల నాయకులు ఆమెకు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హిందుత్వాన్ని చాటి ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా సాంప్రదాయ కార్యక్రమాలు ఏర్పాటు



**అచ్చుతాపురం, జనవరి 13, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు భాగంగా రేపటి నుంచి కోలాటాలు తప్పుడు గుళ్ళు మహిళ లు చే చెడత భజన్లో పలు సంక్రాంతి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని నిర్ణయికులు తెలిపారు దీనిలో భాగంగా అందరూ పాల్గొవాలని అన్నారు

## దేవరాపల్లి స్మశానం అభివృద్ధికి నిధులు మంజూరు



**దేవరాపల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శారదా నదికి ఆనుకొని ఉన్న మెయిన్ స్మశాన వాటిక అభివృద్ధికి 15 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని మేజర్ పంచాయతీ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఉప సర్పంచ్ కిలపర్తి భాస్కరరావు తెలిపారు. పంచాయితీ పాలక వర్గ సభ్యులతో కలిసి స్థానిక సచివాలయం -2 వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేవరాపల్లి పంచాయతీ పాలకవర్గ సభ్యులు కోరిక మేరకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి దీర్ఘకాలంగా ఉన్న సమస్యకు పరిష్కారం దిశగా స్మశాన వాటిక అభివృద్ధికి 15 లక్షలు మంజూరు చేశారన్నారు. వీటితో పాటు స్మశానం సమీపంలో విశ్రాంతి భవనం నిర్మాణానికి దేవరాపల్లికి చెందిన ఇద్దరు ఎంపీటీసీలకు చెందిన మండల పరిషత్ నిధుల నుంచి 6 లక్షలు మంజూరయ్యేయని తెలిపారు. ఈ నిధులతో త్వరితగతినని పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. దేవరాపల్లి అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి పంచాయతీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు మరో 30 లక్షలు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చౌక్కాకుల భవాని, కొల్లి ఈశ్వరరావు, దీవి శంకర్, సిమ్మ మణి, తామరపల్లి కళావతి, బంధం శ్రీదేవి, గుల్లిపల్లి అర్జున్, గుల్లిపల్లి మురళి, బంధం అప్పలరాజు, సబ్బవరపు మాలిబాబు, అల్లు అబద్దం, కిలాడీ జ్యోల తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు



**అచ్చుతాపురం, జనవరి 13, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం రామన్నపాలెం గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సంక్రాతి పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు ముమ్మరంగా పారిశుధ్య పనులు పూర్తి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు మరియు సెక్రటరీ కరణం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వమ్మాలి గ్రామ దేవత మోదకొండమ్మ వారికి పట్టుచీరను బహుకరించిన ఎం.వి.ఆర్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 13, మేజర్‌న్యూస్:** ఈనెల 23వ తేదీన జిల్లాలోని మాడుగుల నియోజవర్గం పరిధిలో గల వమ్మాలి గ్రామంలో వేంచేసియున్న మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా ఆలయ ప్రతినిధులు ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) ను మంగళవారం స్థానిక ఎం.వి.ఆర్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిలో భాగంగా, వారు ప్రతీ యేటా నిర్వహించే జాతర కోసం ఎం వి ఆర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎంవిఆర్ మాట్లాడుతూ, జిల్లాలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగిన మోదకొండమ్మ అమ్మవారి జాతర మనందరికీ తెలుసన్నారు. ఆ అమ్మవారి ఆశీస్సులు మన జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా తెలుగువారశీదరి పైన ఉండాలన్నారు. కోర్కెలు తీర్చే కల్పవల్లి, గిరిజనుల ఆరాధ్య దేవత అయిన అమ్మవారికి తన వంతు సహాయ సహకారాల్లో భాగంగా జాతర నాడు అమ్మవారికి చేపట్టే అలంకారంలో భాగంగా పట్టుచీరను ఎం.వి.ఆర్ ఆలయ పెద్దలకు అందించారు. అవకాశం మేరకు అమ్మవారిని దర్శించినందుకు వస్తానని ఎం వి ఆర్ మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పెద్దలు ఎం వి ఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 29 మంది మినీ అంగన్వాడీలకు పదోన్నతి

### – నియామక పత్రాలు అందజేసిన స్పీకర్ సతీమణి పద్మావతి



**నర్సీపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని 29 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలకు మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి లభించింది. మంగళవారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పదోన్నతి పత్రాలను ప్రమోషన్ పొందిన కార్యకర్తలకు అందజేశారు. నియోజకవర్గంలోని రెండు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 29 అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో నర్సీపట్నం ప్రాజెక్ట్ పరిధిలోని నర్సీపట్నం మండలంలో ఇద్దరు మాకవరపాలెం మండలంలో ఎనిమిది మంది కార్యకర్తలు ఉన్నారు. అలాగే గొలుగొండ ప్రాజెక్ట్ పరిధిలోని గొలుగొండ మండలంలో ఎనిమిది మంది, నాతవరం మండలంలో పదకొండు మంది కార్యకర్తలకు ఈ పదోన్నతి దక్కింది. గతంలో మినీ అంగన్వాడీలుగా వీరు రూ. 7,000 వేతనం పొందుతుండగా, మెయిన్ వర్కర్లుగా పదోన్నతి పొందడంతో ఇకపై వీరి వేతనం రూ. 11,500లకు పెరగనుంది. ఈ సందర్భంగా పద్మావతి గారు మాట్లాడుతూ.. అంగనవాడి కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి చిన్నారులు, తల్లుల ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. తమకు పదోన్నతి లభించడం పట్ల అంగన్వాడీ కార్యకర్తలు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి, పద్మావతి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నర్సీపట్నం నాతవరం మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, సిడిపిఓ జి.వి రమణి, కె శ్రీ గౌరీ, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## బస్కీలో వైభవంగా రామ డోలి ఉయ్యాల పండుగ



**అరకులోయ, జనవరి 13, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని బస్కీ మారుమూల గిరిజన గ్రామంలో ఏడేళ్లకోసారి జరిగే రామ డోలి ఉయ్యాల పండుగ మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలకు అనుగుణంగా ఈ పండుగను కన్నుల పండుగగా జరిపారు. బస్కీ గ్రామ పంచాయతీ కేంద్రంలో సుమారు 5 ఎకరాల్లో గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో రామ డోలి ఉయ్యాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు,ఆచార, వ్యవహారాలు ఉట్టిపడేలా పగడ్బందీ ఏర్పాట్ల మధ్య కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఆదివాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పండుగలో బస్కీ పంచాయతీలోని గిరిజనులే కాకుండా ఇతర మండలాలకు చెందిన వేలాది మంది గిరిజనులు పాల్గొని విజయవంతం చేశారు. తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ తేజోవతి,టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ముఖ్య అతిథులుగా ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు మాట్లాడుతూ ఆదివాసులు సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. ఏడేళ్లకోసారి నిర్వహించే ఈ వేడుకలో తమను భాగస్వామ్యం చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని వారు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్థానిక సాంప్రదాయాలకు ఎప్పుడూ గౌరవం ఉంటూనే ఉంటుందన్నారు. గ్రామంలో అరిష్టాల తొలగి పాడి పంటలు సమృద్ధిగా పండాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ వేడుక కన్నుల పండుగ ఉందన్నారు. గిరిజన సాంప్రదాయాల్లో ఇటువంటి పండుగలు అనేకం ఉన్నాయని వాటన్నింటినీ అత్యంత వైభవంగా నిర్వహించాల్సిన అవసరం ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డకి ఉందన్నారు. పాడి పంటలతోనే దేశం సౌభాగ్యంగా ఉంటుందని,ఆ సాంప్రదాయమే ఈరోజు రాముల వారి ఉయ్యాల పండగకు మూలమని వారు పేర్కొన్నారు. అనంతరం ఇరువురి నేతలను బస్కీ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో. సాయిరాం,ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర,జిల్లా నాయకులు కిల్లో. సురేంద్ర, పొద్దు. బాలదేవ్,బస్కి పంచాయితీ సర్పంచ్ పాడి. రమేష్,మండల టిడిపి అధ్యక్షుడు లోకోయి. మహదేవ్,డుంబ్రిగుడ టిడిపి మండల అధ్యక్షుడు కిల్లో. ఆనందరావు,ఏఎంసి చైర్మన్ బొరిబొరి. లక్ష్మి,టిడిపి సీనియర్ నాయకురాలు కొర్రా. జ్యోతి, పాడి రూసి సుస్మిత,కనీస వేతన సంఘం డైరెక్టర్ తుడుం సుబ్బారావు,అధికార ప్రతినిధి తడబారికి చిన్నగెన్ను,మాజీ ఎంపీపీ కొర్రా. దన్నేరావు, ప్రధాన కార్యదర్శి కొర్రా. రవి ప్రసాద్,అరకు పార్లమెంట్ టి ఎన్ టి యు సి అధ్యక్షుడు మండియా గురుస్వామి, వైస్ ఎంపీపీ కిల్లో. రామన్న, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,టిడిపి సీనియర్ నాయకులు కిల్లో. శ్యామ్,కిల్లో. నాగరాజు,బోయి దామోదర్, బస్కీ అధ్యక్షుడు బలరాం,టిడిపి సీనియర్ నాయకుడు సమర్ది లైకొన్, ఉపాధ్యక్షుడు కొర్ర బాలరాజు, పిసా అధ్యక్షుడు పాంగి రవి, మాడగడ మాజీ ఎంపీటీసీ వంతల. వెంకటరావు, చినలబుడు పంచాయతీ అధ్యక్షుడు పాంగి భగత్, మాడగడ ఉపాధ్యక్షుడు మజ్జి అప్పలస్వామి,ప్రధాన కార్యదర్శి అగతంబిడి. సుబ్బారావు,టిడిపి సీనియర్ నాయకుడు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధన టీవీ క్యాలెండర్ ఆవిష్కరణ



**అరకులోయ, జనవరి 13, మేజర్‌న్యూస్:** ఆరాధన టీవీ 2026వ నూతన సంవత్సర క్యాలెండర్ ను అరకులోయ లూథరన్ మిషన్ డైరెక్టర్ రెవరెండ్ బి.ఇ.సంజీవ్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక లూథరన్ మిషన్ బైబిల్ ట్రైనింగ్ సెంటర్ వద్ద బైబిల్ ట్రైనింగ్ స్టూడెంట్స్ సమక్షంలో ఈ కొత్త క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఆరాధన టీవీ చైర్మన్ పాల్ దేవప్రియం పుల్ల, ఆరాధన టీవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉచితంగా క్యాలెండర్ లను పాస్టర్లకు, నాయకులకు విశ్వాసులకు సరఫరా చేస్తుండడం ఆనందదాయకమంటూ వారి సేవలను ఆయన కొనియాడారు. అనంతరం ఆరాధన టీవీ పరిచర్యల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**ఆమదాలవలస, జనవరి 13, మేజర్‌న్యూస్:** యువత క్రీడల్లో రాణించాలని టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. ఆమదాలవలస 19వ వార్డు వెంగళరావు కాలనీలో మంగళవారం బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉత్సాహంతో ఆటల్లో రాణించడంతో పాటు క్రమశిక్షణ గల జీవితాన్ని యువత అలవర్చుకోవాలని అన్నారు. తద్వారా మంచి ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. యువత ఆటలతో పాటు సేవా దృక్పాదం వైపు యువత రాణించాలన్నారు. యువత ఆటలతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. యువత ఆటలా తో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రెడ్డి గౌరీశ్వరి, రాంబాబు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, తంగి దిలీప్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భరత్,గోండు చిన్నారావు, సంతోష్ కుమార్, మనోహర్, అనంతరం బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ప్రథమ బహుమతి గెలిచిన సాయి, ప్రవీణ్ ప్రథమ బహుమతిగా వారికి 25వేల రూపాయలు, రెండవ బహుమతి గెలిచిన వారికి పదివేల రూపాయలు, 3వ బహుమతిగా ఐదు వేల ముఖ్యంగా రూపాయలు బహుమతులు అందజేశారు. బ్యాడ్మింటన్ క్రీడాకారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వెటరన్ క్రీడాకారులతో క్రికెట్ మ్యాచ్ ఆడిన ఎంపీ కలిశెట్టి



**రణస్థలం, జనవరి 13, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జె.ఆర్. పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో పూర్వపు రోజుల్లో ప్రారంభ దశలో క్రికెట్ ఆడిన పాత తరం సీనియర్ క్రీడాకారులు తో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తాను కూడా ఒకరిగా వారి పాత తరం సీనియర్ క్రికెట్ క్రీడాకారులతో ( వెటరన్ ప్లేయర్స్)అంబేద్కర్ యూనివర్సిటీ పీడీ శ్రీను ఆధ్వర్యంలో ఆత్మీయ కలయికగా కలిసి పాత జ్ఞాపకాలను స్ఫురించుకొని ఎంపీ ముఖ్యఅతిథిగా రణస్థలం మండలం, జె.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 12 ఓవర్ల టెన్నిస్ బాల్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఈ క్రికెట్ మ్యాచ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పుడు జే ఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా క్రికెట్ ఆడిన నా పాత తరం స్నేహితులతో ఈరోజు క్రికెట్ మ్యాచ్ ఆడడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, అలాగే ఈ కలయిక గ్రామీణ ప్రాంతాలలో మన ఊరు, మన అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ఈనాటి యువతరం నిరాశ నిస్పృహలతో చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకుంటున్న తరుణంలో ఇటువంటి ఆత్మీయ కలయికలు యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా, వారిని మేల్కొల్పే విధంగా చేసే ప్రక్రియలో భాగంగా ఈ క్రికెట్ మ్యాచ్ ను నిర్వహించడం జరిగిందని, అలాగే ఈ రోజుల్లో పొల్యూషన్ కారణంగా అనారోగ్య కారణాలు ఎక్కువగా చూస్తుండటం, శారీరక శ్రమతో, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చునే సంకేతంతో ఈరోజు మా పాత తరం క్రీడాకారులందరూ ఈ మ్యాచ్ ని నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ముఖ్యంగా ఈరోజు ఈ మ్యాచ్ జరగటానికి నాతో పాటు అందరినీ సమన్వయం చేసుకొని మ్యాచ్ను నిర్వహించిన అంబేద్కర్ యూనివర్సిటీ పిడి శ్రీనువాసరావుకి అభినందనలు తెలుపుతూ ప్రజలందరూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సుఖ సంతోషాలతో, పాడిపంటలతో అందరూ ఆనందంగా ఉండాలని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

### – హెల్మెట్ లు వినియోగంపై ర్యాలీ ప్రారంభించిన ఆర్టీవో రమేష్



**నర్సీపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు లో భాగంగా మంగళవారం ఆర్ టీ వో రమేష్ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగం ఆవశ్యకం పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో రమేష్ మాట్లాడుతూ. జాతీయ రహదారి భద్రత మాసొచ్చివల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామని ప్రజలందరూ తప్పనిసరిగా భద్రతలు పాటించాలని కోరారు. హెల్మెట్ ధరించాలని లైసెన్స్ కలిగి ఉండాలని. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని వాహనాలు ఫిట్నెస్ కలిగి ఉండాలని స్కూలు ఇతర వాహనాలు కండిషన్లో ఉండేటట్లు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చలానాలు నమోదు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో .రవాణా శాఖ కార్యాలయం ఇన్స్పెక్టర్లు వెంకట్రావు .అప్పన్న, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇ నెల 20 నుంచి విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

### – ఏపీ ఈపీడీసీఎల్ ఇ ఇ ప్రసాద్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 13, మేజర్‌న్యూస్:** విద్యుత్ చార్జీల (టారిఫ్) పై ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సి) ఈనెల 20 నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ జి ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 సంవత్సరానికి గాను ఏపీఈఆర్సి చైర్మన్ పివి రెడ్డి ఆధ్వర్యంలో 4 రోజులు పాటు జరిగే ప్రజాభిప్రాయ సేకరణను తిరుపతి, విజయవాడ, కర్నూలు లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 20 న తిరుపతి,22,23 తేదీల్లో విజయవాడ,27 న కర్నూలులో ఉదయం 10:30 నుంచి ఒంటి గంట వరకు ( వ్యక్తిగతంగా),2 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరుగుతాయన్నారు. ఏపీఈఆర్ అధికారులతో పాటు ఏపీ ఇంధనశాఖ, ఏపీ ట్రాన్స్కో,ఏపీ జెన్కో, ఏపీ ఈపీడీసీఎల్, ఏపీ ఎస్పీడీసీఎల్,ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రతిరోజు 3 విద్యుత్ సంస్థల టారిఫ్ ఫైలింగ్ కు సంబంధించి ప్రజాభిప్రాయాలను సేకరిస్తారని తెలిపారు. అభిప్రాయాలు చెప్పదలుచుకున్న వారు అనకాపల్లి జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం లేదా కశింకోట కార్యనిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయం లేదా నర్సీపట్నం కార్యనిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నామని, ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పేర్లు నమోదు చేసుకొని వారు విద్యుత్ నియంత్రణ మండలి అనుమతితో అభిప్రాయాలను తెలియచేయవచ్చున్నారు. ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత సంస్థలు ఈ విచారణల్లో ప్రత్యక్షంగా గాని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గాని పాల్గొనుటకు అనకాపల్లి 9440816377 జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయం,కశింకోట 944086352,నర్సీపట్నం 9491049790 కార్యనిర్వాహక ఇంజనీర్ల వారి కార్యాలయాలను సంప్రదించాలని ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## ఎర్రవరంలో పంచాయతీ రోడ్డుకి అడ్డంగా జనసేన కార్యకర్తలు వ్యాన్ అడ్డగింత

**– గ్రామ ప్రజలు గడ్డి డాక్టర్లు కు అడ్డంగా జనసేన కార్యకర్తలు బొలెరో వ్యాన్**



**అచ్చుతాపురం, జనవరి 13, మేజర్‌న్యూస్:** మండలంలో ఎర్రవరం గ్రామంలో పంచాయతీ రోడ్లకు అడ్డంగా నిలిపివేసిన బొలెరో వ్యాన్ ను అదే గ్రామానికి సంబంధించిన రైతులు గడ్డి డాక్టర్లు తీసుకెళ్లకుండా అడ్డంగా పెట్టిన ఎర్రవరం జనసేన కార్యకర్తలు పంచాయతీ సి.సి రోడ్లు అడ్డంగా గడ్డి డాక్టర్ కుముందున బొలెరో వ్యాను ఉండటం వల్ల సిసి రోడ్డుకి అడ్డంగా గడ్డి ట్రాక్టర్ రోడ్డుకు అడ్డంగా ఉండటం వలన అలాగే గ్రామ పంచాయతీ ఆఫీసు కి మరియు జగన్ అన్న కాలనీ కి వెళ్ళే దారి కావున, గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు గ్రామస్తులు. ఎంతమంది చెప్పిన వినిపించుకోని జనసేన కార్యకర్తలు జనసేన కార్యకర్తలు ఇటువంటి ఇబ్బందులు పెట్టి గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బందులు రావడం వల్ల ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరుపు విజయకుమారు కు చెడ్డ పేరు తెస్తున్నారని అలాగే అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు అగ్గాల భాస్కరరావు వలన గ్రామంలో ప్రతి చిన్న విషయంలో ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు అయినా వంటి సెక్రెటరీ, ఎంపిడిఓ, పోలీస్ శాఖ వారు ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ముక్కుముడిగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నువ్వులు సమగ్ర యాజమాన్యంతో నాణ్యమైన దిగుబడులు



**అచ్చుతాపురం, జనవరి 13, మేజర్‌న్యూస్:** రబీ నువ్వు సాగుపై శిక్షణ నువ్వులలో సమగ్ర యాజమాన్య చర్యల ద్వారా దిగుబడులు రెట్టింపు చేసుకొని అధిక నికర ఆదాయాన్ని పొందవచ్చునని లిబిసిటీ – కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా అన్నారు. మంగళవారం బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రంలో నువ్వు సాగు చేసే రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సమగ్ర నూనె గింజల అభివృద్ధి పథకంలో భాగంగా... నూనె గింజల పంటలలో దిగుబడి పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. భూసార శాస్త్రవేత్త బుర్ల శ్రీహరి రావు మాట్లాడుతూ... నూనె గింజల పంటలలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ రూపంలో భాస్వరాన్ని ఎకరాకు 50 కిలోలు ఆఖరి దుక్కిలో వాడడం ద్వారా నూనె శాతాన్ని పెంచవచ్చునని వివరించారు. విత్తిన 48 గంటలలోపు ఎకరాకు ఒక లీటరు పెండిమితాలిన్ కలుపు మందును పిచికారి చేయడం ద్వారా వెడల్పాకు కలుపు మొక్కలను రాకుండా చేయవచ్చునని సూచించారు. సరైన మొక్కల సాంద్రతను పాటించడం, ఒక్కసారైనా కలుపు తీయడం, కనీసం రెండుసార్లు తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా ఇప్పుడు వస్తున్న దిగుబడిని రెట్టింపు చేసే అవకాశం ఉందని రైతులకు వివరించారు. తెగుళ్ల నియంత్రణకు ట్రైకోడెర్మా వాడే విధానాన్ని, చీడపీడల నియంత్రణ గురించి సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో మునగపాక మరియు రోలుగుంట మండల రైతులు 48 మంది పాల్గొన్నారు.

## మొల్లేటి బోగేష్ జన్మదినం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



మునగపాక జనవరి 14 మేజర్ న్యూస్ మండలంలో పాటిపల్లి పంచాయతీలో బాపూజీ గ్రామీణ సంక్షేమ సంఘం అధ్యక్షులు, జనసేన నాయకుడు మొల్లేటి వెంకట భోగేశ్వరరావ్ జన్మదినం సందర్భంగా మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, దుప్పట్లు, పంపిణీ చేశారు, బోగేష్ కుమారుడు బాల భార్గవ్,జీవన సింధూర చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మొల్లేటి బోగేస్ మాట్లాడుతూ గ్రామాలు సస్యామలంగా ఉన్నాయంటే పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమైనదని అన్నారు, కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, ముసలి నాయుడు, మొల్లేటి ఆనంద్, కాళ్ళ చంద్రమోహన్, ఆడారి ప్రసాద్, ఆడారి గణేష్,ఆడారి కుమార్, గ్రామ నాయకులు ఆడారి భాస్కరరావు, కొయిలాడ జగదీష్,పి జె ఎస్ ఎన్ మూర్తి, పళ్ళ సన్యాసిరావు, ద్రాక్షరపు రామచంద్రరావు, గొల్లవిల్లి త్రిమూర్తులు, కోయిలాడ పరుశురాం, కోయిలాడ లక్ష్మణరావు,రాపేట అప్పలనాయుడు, బి సెట్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**మునగపాక, జనవరి 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న 20 మంది పంచాయతీ కార్మికులకు రిటైర్డ్ మెడికల్ ఉద్యోగి ఆడారి సన్యాసిరావు, వారి మనవడు, చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలలో పారిశుధ్యం మెరుగునకు కార్మికుల సేవలు మరువలేనివని, వారి సేవలను వెలకట్టలేనివని అన్నారు, సర్పంచ్ దిమ్మల అప్పారావు పర్యవేక్షణలో వేకువ జామున నుంచే గ్రామాల వీధులలో దగ్గరుండి క్లీన్ చేయించడం, వీధిలైట్లు వేయడంలో, కుళాయిల ద్వారా మంచినీరు సరఫరా, తదితర సేవలలో పంచాయతీ కార్మికుల అభివృద్ధి అభినందనీయమని ఆడారి సన్యాసిరావు అన్నారు

## గ్రామాలలో మేలుకొలుపు కార్యక్రమాలు



**మునగపాక, జనవరి 13, మేజర్‌న్యూస్:** మండలంలో అరబు పాలెం గ్రామంలో శ్రీ ఆంజనేయ భజన బృందం, మహిళ భజన బృందం మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు, అలాగే ఉమ్మలాడ, నాగులపల్లి, మునగపాక, వాడ్రాపల్లి, పాటిపల్లి, టి. సిరస పల్లి, తిమ్మరాజుపేట, మెలిపాక, తదితర గ్రామాలలో భజన భక్తులు వేగువ జామున నుంచే వీధిలలో అన్నమయ్య సంకీర్తనలు, భక్తి పాటలతో తిరిగి రామాలయంలో పూజల నిర్వహించి తీర్థ ప్రసాదములు భక్తులకు పంపిణీ చేస్తారు.

## 29 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**చోడవరం(రావికమతం), జనవరి 13, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లో 4 మండలాలకు చెందిన 29 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 15 లక్షల 56,693 రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు నిరుపేదలు గురైనట్లయితే సీఎం రిలీఫ్ ఫండ్ కు సిఫార్సు చేస్తామన్నారు. దీనికోసం బ్రోకర్లు ఆశించవద్దని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న రికార్డులతో నేరుగా తనను సంప్రదించాలని. కోరారు ఈ కార్యక్రమంలో గల్లా నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే అసోసియేషన్ సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీగా గడ్డం నగేష్ ఎన్నిక



**దేవరాపల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్:** భారత్ వడోకాయ్ కరాటే డు అసోసియేషన్ – సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీగా గడ్డం నగేష్ ఎన్నికయ్యారు. భారత్ వడోకాయ్ కరాటే డు అసోసియేషన్ సౌత్ ఇండియా విభాగానికి సంబంధించి మంగళవారం నిర్వహించిన ఎన్నికల్లో అసోసియేషన్ సభ్యులందరూ ఆయనను జనరల్ సెక్రెటరీగా ఎన్నుకోవడం జరిగింది. తనకు ఈ పదవి రావడం గర్వకారణంగా భావిస్తున్నానని నగేష్ అన్నారు. ఈ అవకాశం కల్పించిన అసోసియేషన్ ప్రెసిడెంట్ సి. హెచ్. సతీష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచిన ప్రతి కరాటే సభ్యుడికి కృతజ్ఞతలు చెప్పారు. సినీ హీరో సుమన్ తల్వార్ చేతుల మీదుగా జనరల్ సెక్రెటరీ అపాయింట్మెంట్ లెటర్ అందుకోవడం మరింత ఆనందాన్ని కలిగిస్తోందని భవిష్యత్తులో కరాటే అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా నగేష్ చెప్పారు .

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలి



**మునగపాక, జనవరి 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో రామాయణం, భాగవతం, భారతం, వంటి ఆధ్యాత్మిక ప్రసంగాలు గత 15 రోజుల ప్రసంగిస్తున్న తేలు నూకరాజును, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు సత్కరించారు, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆడారి కాశి బాబు అన్నారు, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకొచ్చిన రిటైర్డ్ ఉద్యోగి ఆడారి సన్యాసిరావును కూడా అభినందించారు.

# సంపాదనతో పది మందికి వినియోగిస్తే నిజమైన సంతృప్తి

**– పియుసి చైర్మన్ మరియు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి కుమార్ – ఒంగ్రుజోల మెగా టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం లో పాల్గొన్న రవి**



**కొత్తూరు, జనవరి 13, మేజర్‌న్యూస్:** మనిషి సంపాదన లో కొంత మేరకు పదిమందికి సేవ చేసేదానికి ఉపయోగ పడే కార్యక్రమాలు చేపడితే అందులో ఉన్న సంతృప్తి ఎందులో దొరకదని పి యు సి చైర్మన్ మరియు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. కొత్తూరు మండలం ఒంగ్రుజోల లో యం పి హెచ్ డవలపర్స్ అధినేత మాతృమూర్తి స్వర్గీయ సుశీలమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి కూన రవి ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఆయన తో పాటు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు, పర్లాకిమిడి ఎమ్మెల్యే రూపేష్ పానిగ్రాహి. ఆర్ జెడి నేత తిరుపతి పానిగ్రాహి , మండల పరిషత్ నేత తులసీ వర ప్రసాదరవు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ సంపాదించడం చాలా తేలిక, దానిని ఖర్చు చేయడం కష్టం. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు శాతం రిజర్వేషన్లు ఇస్తుంది, అదేవిధంగా చదువు కోనేందుకు రిజర్వేషన్లు కల్పిస్తున్నాం. క్రీడాలని తల్లిదండ్రుల తో సహా ప్రతిఒక్కరు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆటలు ఆడితే పిల్లలు చెడిపోతారని అనుకోవడం తప్పని, ఒక పేదింటి క్రికెట్ క్రీడారంగం లో దేశ ప్రతిష్ట ప్రపంచం గర్వించేలా పేరు తెచ్చి పెట్టిందని అన్నారు. తల్లిదండ్రులు చనిపోయిన తర్వాత పట్టించు కోని రోజుల్లో తల్లి జ్ఞాపకార్థం ఇటువంటి కార్యక్రమం చేపట్టిన రాజును ఎమ్మెల్యే రవి అభినందించారు. మెగా క్రికెట్ టోర్నీ లో విన్నర్ కు ట్రోఫీ తో పాటు ముప్పై వేల రూపాయల నగదు అంద జేశారు.రన్నర్ కు 20వేలు, తృతీయ స్థానం లో నిలిచిన వారికి పదివేలు నగదు అందజేశారు కార్యక్రమంలో ఎమ్మెల్యే గోవిందరావు, పర్లాకిమిడి ఎమ్మెల్యే రూపేష్ పాణి గ్రాహి, ఆర్ జెడి నేత తిరుపతి పానిగ్రాహి సభ నిర్దేశించి ప్రసంగించారు. ఎటువంటి ఆర్థిక సహాయం లేని లేని నిరుపేద రాలు మహాసింగి సరస్వతి కి బామిడి రాజు ఇచ్చిన పదివేలు నగదు ను ఎమ్మెల్యే మీదుగా అందజేశారు. కార్యక్రమం లో మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు, పలువురు సర్పంచ్ లు పాల్గొన్నారు.

# రాజకీయ గురువును కోల్పోయా..

**– మాజీ మంత్రికి ఎమ్మెల్యే గొండు శంకర్ నివాళి**



**అరసవల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్:** విలువలతో కూడిన రాజకీయాన్ని నేర్పిన తన రాజకీయ గురువు గుండ అప్పల సూర్యనారాయణను కోల్పోవడం తీరని లోటని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అరసవల్లిలోని నివాసంలో సూర్యనారాయణ పార్థివ దేహానికి ఆయన పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సూర్యనారాయణ, ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించేవారని, ఆయన మరణం వ్యక్తిగతంగా తనకు, జిల్లాకు పెద్ద నష్టమని పేర్కొన్నారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను, లక్ష్మీదేవిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పల సూర్యనారాయణకు ధర్మాన సోదరుల నివాళి



**శ్రీకాకుళం, జనవరి 13, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, సీనియర్ నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ అంతిమయాత్రలో ధర్మాన సోదరులు పాల్గొని తమ నివాళులర్పించారు. మంగళవారం జరిగిన అంతిమ సంస్కారాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, వారి సోదరుడు ధర్మాన రాందాస్‌లతో కలిసి హాజరయ్యారు. శ్మశాన వాటిక వరకు సాగిన అంతిమయాత్రలో పాల్గొన్న వారు, భౌతికకాయాన్ని దర్శించుకుని పుష్పాంజలి ఘటించారు. రాజకీయాలకు అతీతంగా అప్పల సూర్యనారాయణతో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అనంతరం ఆయన సతీమణి, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిని, వారి కుమారులను ధర్మాన సోదరులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# అశ్రునయనాల మధ్య 'గుండ' అంతిమయాత్ర

**– అరసవిల్లిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**– గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించిన పోలీసులు**

**– తరలివచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు**



**శ్రీకాకుళం, జనవరి 13, మేజర్‌న్యూస్:** రాజకీయ దిగ్గజం, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ అంత్యక్రియలు మంగళవారం అరసవిల్లి శ్మశాన వాటికలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో జరిగాయి. ఆయన భౌతికకాయం వద్ద వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా అంజలి ఘటించారు. అనంతరం పోలీస్ దళాలు, బ్యాండ్ పార్టీల మధ్య గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు శాస్త్రోక్తంగా చితికి నిప్పంటించారు. ఈ అంతిమ సంస్కారాల కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొని నివాళులర్పించారు. పాలనా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఖాన్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మహేశ్వర్ రెడ్డి, శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలు కృష్ణమూర్తి, సాయి ప్రత్యూష హాజరై అప్పల సూర్యనారాయణ సేవలను స్మరించుకున్నారు. రాజకీయాలకు అతీతంగా నివాళి: అప్పల సూర్యనారాయణకు తుది వీడ్కోలు పలికేందుకు పలువురు శాసనసభ్యులు తరలివచ్చారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు అప్పల సూర్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సభాపతి తమ్మినేని సీతారాం, మాజీ మంత్రులు ధర్మాన కృష్ణ ప్రసాద రావు, ధర్మాన కృష్ణ దాస్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు, వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర ముగిసింది.

# గవరపాలెం గౌరీ పరమేశ్వర ఉత్సవ పత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 13, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర కే ప్రసిద్ధిగాంచిన అనకాపల్లి గవరపాలెం గౌరీ పరమేశ్వర మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ ను స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులను ఎమ్మెల్యే కొణతాల సూచించారు. ఉత్తరాంధ్రలోనే ఏకరాత్రోత్సవాలలో గుర్తింపు పొంది గత 140 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వర మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, కోశాధికారి కొణతాల నూక మహలక్ష్మి నాయుడు, ఉపాధ్యక్షుడు కొణతాల వెంకట వరప్రసాద్ సహాయ కార్యదర్శి పి.వి.రమణ, దాడి కృష్ణ ఉప కోశాధికారి పెంటకోట వెంకట సత్యనారాయణ, కన్వీనర్ సూరిశెట్టి నరసింహారావు, మద్దాల శంకర్రావు కమిటీ పర్యవేక్షకులు కొణతాల మురళి కృష్ణ, కొణతాల జగ్గయ్య నాయుడు, కాంగ్రెసుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.ఆర్ చేతుల మీదుగా పలు వార్తాపత్రికల నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 13, మేజర్‌న్యూస్:** సమయ భావన అనేది లేకుండా ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు నిత్యం సహాయపడే ఏకైక సాధనమే ఈ వార్తా పత్రికలు అని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని నరసింగ రావుపేటలో గల ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయం నందు నేటి దినపత్రిక సూర్య పత్రికా క్యాలెండర్ తో పాటు పలు వార్తాపత్రికల నూతన సంవత్సరపు 2026 క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం వి ఆర్ మాట్లాడుతూ,ఈ క్యాలెండరు ఆవిష్కరణ సందర్భంగా వార్త పత్రికల యాజమాన్యాలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఇన్ని క్యాలెండర్లను నా చేతుల మీదుగా ఆవిష్కరిస్తునందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న వార్తాపత్రికల సేవలు ఎంతో విలువైనవన్నారు. మన ప్రాంతం యొక్క విశేషాలను, గొప్పతనాన్ని వార్తపత్రికలు ద్వారానే తెలుసు కోవచ్చన్నారు. మన ప్రాంత పత్రికలో ప్రచురితమయ్యే ప్రతీ వార్తా కథనం ప్రజల సమస్యలను కనుల ముందు జరిగినట్టు చూపిస్తున్నాయన్నారు. నిజ నిజాలను వెలికితీసి సమాజానికి చేరవేయడంలో వార్తాపత్రికలు ఎప్పుడూ ముందుంటాయన్నారు. ఇటువంటి వార్తాపత్రికల ద్వారానే సమాజంలో ప్రజలు పడుతున్న కష్టనష్టాలు గురించి క్లుప్తంగా తెలుసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమం లో పలు వార్తా పత్రికల జిల్లా ఇన్చార్జిలు, స్థానిక రిపోర్టర్లు, సిబ్బంది తో పాటు ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగయ్య పేటలో సత్యసాయి 101 భజన పాటల కార్యక్రమం



**దేవరాపల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్:** నాగయ్య పేట గ్రామంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మేలుకొలుపు ఉత్సవాన్ని నెల రోజుల పాటు కార్యక్రమం చేసి మంగళవారం 2000 మందికి పైగా అన్న సమారాధన చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు సత్యసాయి 101 భజన పాటల కార్యక్రమమును స్థానిక రామాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు, జోన్ ఇన్చార్జి సీ.హెచ్.వి. రవిశంకర్ ,ఆదిరెడ్డి చిన్న కన్నబాబు, పెంటారావు, ములకలపల్లి భజన బృందం సభ్యులు, నాగయ్య పేట గ్రామస్తులు, మహిళా సేవాదళ సభ్యులు పాల్గొన్నారు.

## నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమం

### – ప్రజల నుంచి వినతులు స్వీకరించిన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి రాజాన వీరసూర్యచంద్ర



**నర్సీపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి రాజాన వీర సూర్యచంద్ర హాజరై మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 7 వినతులు అందాయని సూర్యచంద్ర తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు, వారి ఇబ్బందులకు పరిష్కారం చూపేందుకు జనవాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలబడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రగడ కృష్ణ, మాకిరెడ్డి వెంకటరమణతో పాటు పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చల్లవానిపేటలో ఘనముగా సంక్రాంతి సంబరాలు



**జలుమూరు, జనవరి 13, మేజర్‌న్యూస్:** మండలంలోని చల్లవానిపేట పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఘనముగా సంక్రాంతి సంబరాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమము స్థానిక సర్పంచ్ పంచి రెడ్డి రామచంద్రారావు అధ్యక్షతన జరిగినది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు జిల్లాలో సంక్రాంతి శోభ ఉట్టిపడుతుందని పేర్కొన్నారు. భోగి,సంక్రాంతి, కనుమ పర్వదినాలు విశిష్టతను తెలియజేసేలా సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి అని అన్నారు. చల్లవానిపేటలో సాంప్రదాయ వేషధారణలు,డూడు బసవన్నలు, ఆటలు,పాటలు, హరిదాసు, నృత్యాలతో సందడి వాతావరణం నెలకొన్నదని తెలిపారు . ఇక్కడ పురాతన సంస్కృతి కార్యక్రమాలు ఉట్టి పడినట్లుగా అందరూ మెప్పును పొందారు. నరసన్నపేట టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పిల్లలకు భోగి పళ్ళు సాంప్రదాయ బద్ధంగా వేశారు. పిల్లలు నృత్యాలు, వేషాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు వెలమల చంద్రభూషణ్ రావు, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, సీనియర్ టిడిపి నాయకులు బగ్గు గోవిందరావు, జుత్త అప్పలనాయుడు, అధికారులు స్థానిక ఎమ్మార్వో జే రామారావు, ఎంపీడీవో బి చిన్నమ్మడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ ను ప్రారంభించిన ధర్మాన కృష్ణ చైతన్య..



**నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం ముద్దాడపేట సర్పంచ్ బగ్గు సతీష్ సౌజన్యం తో నిర్మించిన ముద్దాడపేట వద్ద బస్ షెల్టర్ మరియు కొబగాం గ్రామం లో నిర్మించిన కళావేదిక ను ప్రారంభించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళిధర్ జెడ్పీటీసీ చింతు రామారావు రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న మండల అధ్యక్షులు లుకలాపు రవి, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు,మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, మండల రైతు విభాగ అధ్యక్షులు వాకముల్ల చక్రధర్ రావు , మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్,మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, ఎంపీటీసీలు కోట జోగినాయుడు , పంగ శ్రీరాములు, జిల్లా యూత్ కార్యదర్శి పాగోటి గోవింద, అంపోలు సుధ, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్, బగ్గు సింహాచలం ధర్మాన శ్రీనివాస్ ,నేతింటి వెంకటరమణ , మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్ , పంచిరెడ్డి శివ,గోవింద తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**నక్కపల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చైతన్య ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయాన్ని సుందరంగా అలంకరించారు. మంగళవారం నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్,మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు,టిడిపి జిల్లా ఉపాధ్యాక్షులు కురందాసు నూకరాజు హాజరయ్యారు. ఇందులో భాగంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి మహిళలు వచ్చి ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. అనేక ఆకర్షణీయమైన రంగులతో పుడమిని శోభాయమానంగా అలంకరించారు. భోగి మంటలు వేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు అధికారులు, కూటమి నాయకులు బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమము లో నక్కపల్లి తహసీల్దార్ నరసింహ మూర్తి, మాండలా ఎవో సీతారామరాజు,మండల వైస్ ఎంపిపి వీసంనానాజీ,కూ టమి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీను, సుధాకర్,వైబోయిన రమణ, పిక్కి కొర్లయ్య, ఏరిపిల్లి అప్పలరాజు, పాము గణేష్, సత్తిబాబు ,మెరిగు నాగేశ్వరరావుతదితరులు పోల్గొన్నారు.

## పేటలో రాజుకుంటున్న ఫ్లెక్సీల రగడ..



**నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల తీసివేతపై రగడ జరుగుతుంది. అనధికారికంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించాలని ఈవో చేసిన విజ్ఞప్తిని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు పట్టించుకోలేదు. దాంతో మేజర్ పంచాయతీ సిబ్బంది తొలగింపు ప్రక్రియను నిర్వహించేందుకు మంగళవారం ప్రయత్నించారు. అయితే పండగ రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందని అందుకే తొలగించలేకపోయినట్లు గ్రామపంచాయతీ సిబ్బంది తెలియజేశారు. బుధవారం ఉదయం తొలగింపు ప్రక్రియను చేపడతామని సిబ్బంది అన్నారు. మంగళవారం ఫ్లెక్సీల తొలగింపు ప్రక్రియను చేపట్టలేదని ఫిర్యాదుదారుడు యాళ్ల మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వెంటనే తొలగింపు చర్యలకు పాల్పడ్డ గ్రామపంచాయతీ ఈవో ప్రస్తుతం ఎందుకు తొలగించడం లేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగింపు చేస్తామన్న ఈవో ప్రస్తుతం స్పందించడం లేదని కరగాం గ్రామానికి చెందిన యాళ్ల మల్లేశ్వరరావు తనదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా రహదారి మధ్యలో ఫెక్సీలు ఏర్పాటు వల్ల జరుగుతున్న ఇబ్బందులను అధికారులకు తెలియజేశారు. ప్రధాన రహదారి డివైడర్ను ఉపయోగించుకుని వివిధ రాజకీయ పక్షాలు, వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్న బోర్డులు హోర్డింగులు ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ఆయన పదేపదే విజ్ఞప్తి చేశాడు. అధికారుల స్పందన కొరబడిందని జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు.

## రావు విజయలక్ష్మి కుసిపిఐ పార్టీ ఘననివాళి

**నక్కపల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్:** మండలం లోని ముకుందరాజుపేట గ్రామంలో స్వర్గీయ రావు విజయలక్ష్మి 12వ వర్ధంతి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. మంగళవారము ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ విజయలక్ష్మి మరణించి 12 సంవత్సరాలు అయినప్పటికీ మరువలేకున్నామని అన్నారు. సిపిఐ పార్టీ సభ్యురాలిగా ఆమె ఔన్నత్యాన్ని కొనియాడారు. సమాజంలో అందరూ సమానంగా ఉండాలని ఆమె ఎప్పుడూ కోరుకునేవారని అన్నారు. ఆమె మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నక్కపల్లి పాయకరావుపేట పార్టీ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, రావు జగ్గారావు, గుడాల రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జున రావు, గిరిబాబు,అజయ్ పార్ధ, తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ 2026 కేలండర్ పంపిణీ



**సాగర్‌నగర్, జనవరి 13, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం 8వ వార్డు పరిధిలో ఎండాడ బి. సి కాలనీ వద్ద ఈరోజు జనసేన పార్టీ నాయకులు శ్రీ శాఖరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ 2026 కేలండర్ ఇంటికి ఇంటికి పంచిపెట్టారు. ఈ ప్రాంతంలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ కాలువలు, సిసి రోడ్డు మరమత్తులు, పెన్షన్ పథకాలు మరియు చెత్త సేకరణ సమస్యలను ప్రజలు వారికి తెలియజేయడం జరిగింది. కొన్ని సమస్యలు వెంటనే అధికారులకు తెలియజేశారు. మరి కొన్ని సమస్యలను గౌరవ శాసనసభ్యులకు తెలియజేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# నగర ప్రజలకు సంక్రాంతి, శుభాకాంక్షలు

## – జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** నగర ప్రజలకు మేయర్ కమిషనర్ కేతన్ గార్గ్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ముఖ్య పండుగలలో సంక్రాంతి పండుగ ముఖ్యమైనదని, తెలుగు ప్రజలు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ పిల్లలు పెద్దలు కలిసి ఈ పండుగ దినాలలో తమ సొంత గ్రామాలు చేరుకొని ఈ మూడు రోజులు ఆనందంగా గడుపుతారని వారు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నగర ప్రజలు ఈ పండుగను సుఖ సంతోషాలతో ఆనందదాయకంగా జరుపుకోవాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

# ఇందిరానగర్ మురికివాడను పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** నగరంలోని మురికివాడ ప్రాంతాలను అభివృద్ధిపరిచేందుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన నార్త్ జోన్ 42వ వార్డు న్యూ కాలనీ శ్రీకన్య థియేటర్ సమీపంలో ఉన్న ఇందిరానగర్ మురికివాడ ప్రాంతాన్ని వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ఇందిరానగర్ మురికివాడలో నివసిస్తున్న 66 కుటుంబాలలోని ప్రతి ఇంటిని పరిశీలించి ఎన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్నారని, చేస్తున్న వృత్తులతోపాటు, విద్యుత్తు, త్రాగునీరు మొదలైన మౌలిక వసతులపై కమిషనర్ ఆరా తీశారు. అలాగే మీరు ఇల్లు పట్టాలు, నిర్మించిన గృహాల కొరకు ధరఖాస్తులు చేసి యున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఇదే ప్రాంతంలో కొన్ని తరాల నుండి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని మాకు విద్యుత్తు, త్రాగునీరు సరఫరా ఉన్నప్పటికీ మరుగుదొడ్లు, స్నానం చేసేందుకు సౌకర్యాలు లేక మహిళలు, పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నామని, ఇందిరానగర్ కాలనీలో నివాసితులందరికీ అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఇళ్లను నిర్మించి న్యాయం చేయాలని కమిషనర్ కు నివాసితులు విజ్ఞప్తి చేశారు. ఇదే ప్రాంతంలో అందరికీ ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వంతో చర్చించి అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని, అందుకు మీ వంతుగా బ్యాంకు లోన్ తీసుకోవాల్సి ఉంటుందని కమీషనర్ నివాసితులకు తెలుపగా వారు అందుకు సమ్మతించారు. తదుపరి కమిషనర్ ఇందిరానగర్ మురికివాడలలో పక్క ఇల్లు నిర్మించేందుకు ప్రతిపాదనలతో కూడిన సమగ్ర నివేదికను సమర్పించాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి.) సరోజినీలను కమీషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పి.యం.సత్యవేణి, ఎస్.ఎస్.వర్మ, జోనల్ కమిషనర్ బి.రాము, పర్యవేక్షక ఇంజనీర్ ఏడుకొండలు, ఏపీయుఐఎంఎల్ ప్రతినిధి చేతన్, తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందేల పై స్థావరాలపై పోలీసుల దాడులు..!

- సిపి ఆదేశాలతో వరుస దాడులు చేస్తున్న పోలీసులు
- పోలీసుల అదుపులో పందెం రాయుళ్లు
- నగదు, పందెం కోళ్ళు స్వాధీనం
- పోలీసు దాడులు కొనసాగుతున్న తగ్గని కోడి పందేలు
- నగర శివారు ప్రాంతాలలో బరితెగిస్తున్న పందెం రాయుళ్లు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విశాఖలో కోడి పందాల జోరు కొనసాగుతోంది. పలు ప్రాంతాల్లో పందేలు ఆడుతూ ఇప్పటికే పోలీసులకు కొందరు పందెం రాయుళ్లు పట్టుబడటం జరిగింది.నగర శివారు ప్రాంతాలలో అయితే కోడి పందేల బెట్టింగులు జోరుగా సాగుతున్నట్లు తెలుస్తుంది.దీంతోపోలీసులు పందెం రాయుళ్లపై దృష్టి సారించారు. పలు ప్రాంతాల్లో బెట్టింగులు సాగుతున్నాయన్న నిర్ధారణకు వచ్చిన పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు.వారి నుంచి నగదును, పందెం కోళ్లను స్వాధీనం చేసుకుంటున్నారు. వారిపై కేసులను నమోదు చేస్తున్నారు.సంక్రాంతి కోడి కోతకు కళ్లెం వేసేందుకు విశాఖ పోలీసులు సన్నద్ధమయ్యారు.ఈ క్రమంలో పోలీస్ కమిషనర్ డాక్టర్‌శంఖబ్రత బాగ్చి ఆదేశాలతోపోలీసులు కోడి పందేల స్థావరాలపై వరుస దాడులు నిర్వహిస్తున్నారు.నగరం మొత్తం జల్లెడ పడుతున్నారు.టాస్క్‌ఫోర్స్ దూకుడు తో కోడి పందేల్ల రాయళ్లకు అరదండాలు పడుతున్నాయి.తాజాగా పెందుర్తిలో, భీమిలీ,కంచరపాలెం పలు ప్రాంతాల్లో కోడి పందేలు పై దాడులు నిర్వహించారు.కోర్టు ఆదేశాలను పాటించాలని అధికారులకు స్పష్టంగా తెలియజేయడంతో విశాఖలో కోడి పందేల స్థావరాలపై దాడులు జరిపి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తున్నారు.

## కోడిపందేల రాయుళ్ల జోరు..

విశాఖపట్నం పరిసర ప్రాంతాలైన అనకాపల్లి, యలమంచిలి, చోడవరంలో సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు జోరుగా జరుగుతున్నట్లు తెలుస్తుంది. పందెం పుంజులకు భారీ డిమాండ్ ఉండటంతో కోనసీమ తరహాలో బరులు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే పోలీసులు పందాలను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నా, నిర్వాహకులు పందాలు నిర్వహిస్తున్నారు. ఎలమంచిలి, చోడవరం, నర్సీపట్నం, పెందుర్తి వంటి ప్రాంతాల్లో సంక్రాంతికి కోడి పందెం బరులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో పదివేలకు పైగా పందెం పుంజులను పెంచి, శిక్షణ ఇస్తున్నారు. వీటి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పందెం పుంజులు, కత్తులు, శిక్షకులకు కూడా డిమాండ్ పెరిగింది. పందాలను అడ్డుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నా, పందెం రాయుళ్లుపట్టించుకోవడం లేదు. సంక్రాంతి పండుగ పేరుతో కోడి పందాలు జరుగుతున్నప్పటికీ, చట్టపరమైన సమస్యలు ఉన్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. సంక్రాంతి సమీపిస్తున్నందున, విశాఖ చుట్టుపక్కల ప్రాంతాల్లో కోడిపందాల సందడి ఇప్పటికే మొదలైంది, గోదావరి జిల్లాలకు దీటుగా ఇక్కడ కూడా బరులు ఏర్పాటు చేస్తున్నారు.

## చేతులు మారుతున్న లక్షల రూపాయలు ?..

కోడి పందేల నిర్వహణలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఓ వైపు పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నా పందెం రాయుళ్లు ఏ మాత్రం లెక్క చేయడం లేదు. బరుల కోసం ఇప్పటికే వెతుకులాట ప్రారంభించారు. ఏయే ప్రాంతాల్లో బరులు గీయాలనే అంచనాలను కూడా ముమ్మరం చేశారు. ఎవరెవరికి ఎంత ముట్టజెప్పాలో కూడా డిసైడ్ అయ్యారు. పందాల మాటున గుండాట, నంబర్ లాటరీలు కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పోలీసుల కళ్లు గప్పి పందాలు కాస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కోడి పందేల సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని పోలీసులు ప్రజలను కోరుతున్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేదిలేదు.. సంక్రాంతి పండుగ పేరుతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేదిలేదని విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి హెచ్చరిస్తున్నారు.కోళ్ల పందాలు ఆడటం చట్ట విరుద్ధమని, పందేలు కాసే వారు జైలుకు వెళ్లక తప్పదని అంటున్నారు. పందెం రాయుళ్ల ఆటకట్టించేందుకు ప్రత్యేక పోలీసు పార్టీలు అప్రమత్తంగా ఉన్నాయన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే శిక్ష తప్పదని పేర్కొంటున్నారు. కోడి పందేల నిర్వహణకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేస్తున్నారు.

# జేసీగా కె. మయూర్ అశోక్ సేవలు అభినందనీయం

- వీడ్కోలు సభలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రశంసలు
- దస్పల్లాలో జేసీ దంపతులకు ఉద్యోగుల ఆత్మీయ సత్కారం



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:**అద్భుతమైన పనితీరుతో అందరి మనసులు గెలుచుకున్న జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సేవలు ప్రశంసనీయం, అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. విశాఖపట్నం జిల్లా సమగ్ర అభివృద్ధిలో, లక్ష్యాల సాధనలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని, విధి నిర్వహణలో తనకు వెన్నుదన్నుగా నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక సోదరుడిలా తోడ్పాటు అందించారని గుర్తు చేశారు. దాదాపు రెండేళ్ల పాటు విశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన మయూర్ అశోక్ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీ కావడంతో, మంగళవారం దస్పల్లా హోటల్‌లో రెవెన్యూ అసోసియేషన్, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జేసీ దంపతులకు ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది మయూర్ అశోక్‌కు, ఆయన భార్య జీసీసీ ఎండీ కల్పనా కుమారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, దుశ్శాలువాలతో సత్కరించారు. చిరునవ్వులతో ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మయూర్ అశోక్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. క్లిష్టమైన సమస్యల పరిష్కారంలో ఆయన చురుకైన పాత్ర పోషించారని, మంచి వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన అధికారిగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఐటీ కంపెనీలకు భూ కేటాయింపులు, సాంకేతిక అంశాల్లోనూ చురుగ్గా వ్యవహరించారని తెలిపారు.

## అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు

జీసీసీ ఎండీ కల్పనా కుమారి గురించి మాట్లాడుతూ, ఆమె ప్రతి పనిలో చురుకుగా వ్యవహరిస్తారని, యోగాంధ్ర, సీఐఐ సమ్మిట్ సమయంలో ఆమె పనితీరును దగ్గరగా గమనించానని కలెక్టర్ తెలిపారు. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడంలో ఆమె కీలక పాత్ర పోషించారని, పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. తక్కువ కాలంలోనే జీసీసీలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని ప్రశంసించారు. అనంతరం మాట్లాడిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్.. జేసీ దంపతుల సేవలను కొనియాడారు. మంచి వ్యక్తిత్వం, వృత్తిపట్ల నిబద్ధత కలిగిన అధికారులు అని ప్రశంసించారు.

# వెస్ట్ జోన్ కార్యాలయానికి స్థల పరిశీలన



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ వెస్ట్ జోన్ నూతన కార్యాలయం నిర్మించేందుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం నగరంలోని ఐ.టి.ఐ. జంక్షన్, గోపాలపట్నం చేపల బజారు, సింహాచలం రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలోని స్థలాలను వెస్ట్ జోన్ జోనల్ కమీషనర్ బి.రాము తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు జీవీఎంసీ 8 జోనులను 10 జోనులుగా మార్పు చేసిందని, అందులో భాగంగా ప్రస్తుతం జ్ఞానపురం వద్ద వున్న వెస్ట్ జోన్ ప్రజలకు అందుబాటులో లేనందున వెస్ట్ జోన్ కార్యాలయం నూతనంగా నిర్మించేందుకు ఐ.టి.ఐ. జంక్షన్ వద్ద 4500 చదరపు అడుగులు, గోపాలపట్నం చేపల బజార్ వద్ద 2500 చదరపు అడుగులు, సింహాచలం రైల్వే స్టేషన్ వద్ద 9000 చదరపు అడుగులు కలిగిన స్థలాలను పరిశీలించామని తెలిపారు. ఈ మూడు ప్రాంతాలకు సంబంధించి ఒక చోట వెస్ట్ జోన్ కార్యాలయం నిర్మించేందుకు అన్ని వివరాలతో కూడిన సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్, డిసిపి రామమోహన్, ఎసిపి రామలింగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.